పొంగి పొర్లుతూ ప్రవహిస్తున్న వాగులు

## నిలిచిపోయిన రాకపోకలు



2లో.. కలెక్టర్‌కు సూచనలు చేస్తున్నమంత్రి




# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

గురువారం 27, జులై, 2023 | 16 పేజీలు


## జల వలయంలో 50 మంది

# పర్యాటకులు



2 లో..

జలపాతానికి వెళ్లి చిక్కుకున్న పర్యాటకులు

గోదావరి ఉధృతితో ఆగిన సహాయక చర్యలు

**వెంకటాపురం(నూగురు) ప్రభాతవార్త:** మండల పరిధిలోని వీరభద్రవరం సమీపంలోని ముత్యందార జలపాతం చూసేందుకు వెళ్లిన సుమారు 50 మంది పర్యాటకులు అడవిలో చిక్కుకున్నారు. వాజేడు, వెంకటాపురంలో అటవీ శాఖ అధీనంలో ఉన్న జలపాతాలు తాత్కాలికంగా మూసివేయడంతో అటుగా వచ్చిన పర్యాటకులు అనుమతిలేని, అటవీశాఖ అధీనంలో లేని ముత్యాందార జలపాతనికి వెళ్లారు. వారు అటుగా వెళ్లినప్పుడు మధ్యలో ఉన్న వాగు ఉధృతి తక్కువగా ఉండడంతో దాటి వెళ్లిన పర్యాటకులు వచ్చే క్రమంలో కుక్కతోగు వాగు ఉధృతి అధికం అవ్వడంతో వాగు అవతలివైపు చిక్కుకున్నారు. విషయాన్ని అందులో ఉన్న పర్యాటకులు 100కి డయల్ చేసి పోలీస్ శాఖకి సమాచారం అందించడంతో చిక్కుకున్నవారిని రక్షించేందుకు చర్యలు చేపడుతున్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నాం



2లో..

అధికారులందరు కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలి

క్షేత్రస్థాయిలో పర్యటించి పక్కాగా వాస్తవ పరిస్థితులు అంచనా వేయాలి

## వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ శశాంక

నర్సింహులపేట, ప్రభాతవార్త

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన వచ్చే నీటి ఉధృతితో ఏలాంటి సంఘటనలు జరుగకుండా అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి,పజలకు ఏలాంటి సమసులు తలెతకుండా



16లో..

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, ప్రభాతవార్త : జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రెండు రోజులపాటు జిల్లాలో రెడ్ అలర్ట్ జారీచేయడం జరిగిందని, ఎగువ ప్రాంతాలతో పాటు



2లో..

# జల వలయంలో 50మంది పర్యాటకులు

(మొదటి పేజీ తరువాయి..)

వెంకటాపురం నుండి వీరభద్రవరం గ్రామానికి వెళ్ళడానికి మధ్యలో ఉన్న కుక్కతోగు వాగు నీరు ప్రధాన రహదారిపైకి రావడంతో రక్షణ చర్యలకు ఆటంకంగా మారింది.

**అటవీశాఖ నిర్లక్ష్యం:**

వర్షాలు అధికంగా పడుతున్న బొగతజలపాతం, కొంగలజలపాతాలను మూసివేసిన అధికారులు గత నెల నుండి పర్యాటకులు ముత్యంజలపాతంకి వస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆయన ఆ రెడు జలపాతలు మూసి ఎవరు వెళ్లకుండా చర్యలు తీసుకున్న అధికారులు ముత్యందార జలపాతం వద్ద ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకొక పోవడం వలన, అధికారుల నిర్లక్ష్యం వలనే ఇంతమంది పర్యాటకులు చిక్కుకున్నారు అని స్థానికులు తెలిపారు.





# పొంగి పొర్లుతూ ప్రవహిస్తున్న వాగులు నిలిచిపోయిన రాకపోకలు

## జిల్లాయంత్రాంగాన్ని అప్రమత్తం అపై పలు సూచనలు చేసిన మంత్రి.. మంత్రి స్వయంగా వాగుల ఉధృతిని పరిశీలన

**ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్:**

మంగళవారం రాత్రి నుండి ఎడతెరిపిలేని వానలు కుండపోతగా కురుస్తుండంతో వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో చప్టాలపై నుండి కొన్నిచోట్ల బ్రిడ్జలపైనుండి మరికొన్ని చోట్లనీరు ప్రవహించడంతో అనేక చోట్ల రాకపోకలు నిల్చిపోగా ముందస్తుచర్యలుగా పోలీసు, రెవిన్యూ సిబ్బంది ప్రమాదవాగుల వద్ద ఉంచి ప్రజలను అదేవిదంగా వాహన దారులను అటువైపుగా పోకుండా చర్యలు చేపట్టారు. ఇదే సమయంలో జిల్లా మంత్రి సత్యవతి రాథోడ్ కలెక్టర్ శశాంక, ఎస్పి శరత్చంద్రపవార్లు ఇంకా ఇరిగేషన్, రెవిన్యూ అదికారులతో కలిసి ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులవద్దకు బుదవారం పోయి పరిస్థితిని స్వయంగా పరిశీలిండమే గాక కలెక్టర్ ప్రజలకు పలు సూచనలు చేశారు నాట్లు వెయ్యడం కోసం, అట్లనే రైతులు వ్యవసాయపనులకు, చేపలు పట్టెవారు చేపలకోసం ఈ వర్షం తగ్గెదాక పోవద్దని చేపల కోసం వెళ్లెవారు నీటిఉధృతి తగ్గెదాక పోరాదని కోరారు. అట్లనే అదికారులుసిబ్బంది నిరంతరం గ్రామాలలోనే ఉంటూ ఎలాంటి అస్థినష్టం ,ప్రాణ నష్టం జరగకుండా చూడాలని అదేశించారు. అందరు అదికారులు మండల కేంద్రంలోనే ఉండాని అన్నారు. మంత్రి కలెక్టర్తో కలిసి తొర్రూర్ మండలంలోని అకేరువాగు నీటిఉధృతిని పరిశీలించిన అనంతరం అటునుండి నెల్లికుదురు మండలంలోని రావిరాలవద్ద ఉన్న లో లెవల్ కాజ్వేవే పైనుండి ప్రవహిస్తున్న నీటిని చూసిన కలెక్టర్ అక్కడే ఉన్న రైతులకు పలుచూచనలు చేశారు. నీటి వరవడి తగ్గెదాక వ్యవసాయపనులకు పోరాదని రైతులను కోరారు. అట్లనే నెల్లికుదురు తొర్రూర్ మద్యఉన్న కాచికల్ వద్ద ఉదృతంగా ప్రవహిస్తున్న అకేరునది నీటిని దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారంవద్ద వరద ఉధృతిని, మహబూబాబాద్ మండలంలోని జమాండ్లపల్లివద్ద ఉన్న మున్నేరు వాగుప్రవహన్ని పరిశీలించిన మంత్రి అదికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు గ్రామాలలోని ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అదేశాలు జారిచేశారు. బయ్యారం మండలంలోని మెట్లతిమ్మాపురం వద్ద ఉన్న వట్టెరు వాగు గత రెండు రోజులుగా పొంగి పొర్లుతూ ప్రవహిస్తుండటంతో భద్రుతండ, మెట్లతిమ్మాపురం గామస్తుల రాకపోకలు నిల్చిపోయినవి, కొయ్యగూడెం కిష్టాపురం మద్యలో ఉన్నమసివాగు దాటనివ్వక పోవడంతో అరెండుగ్రామాలకు రాకపోకలు నిల్చిపోయినవి. అట్లనే బయ్యారం పెద్దచెరువు మత్తడి పోస్తున్నది. గార్లమండలంలోని గార్ల రాంపురం మద్యలో ఉన్న మున్నేరు లో లెవల్ బ్రిడ్జిపై పొంగి ప్రవహిస్తుండంతో రాంపురం ప్రజలు మండల కేంద్రానికి రాలేక పోతున్నారు. గుడూరు నెక్కొండ మండలాల మద్యఉన్న పాఖాల వాగు వరవడిగా రావడంతో రాకపోకలు నిల్చిపోయినవి. కేసముద్రంమండలంలోని ఉప్పరపల్లి అర్పన పల్లి మద్య ఉన్న వట్టివాగు బారి వర్షాలకు ఉదృతంగా ప్రవహించడంతో కేసముద్రం ఎస్ఐ అద్వర్యంలో ముందస్తు చర్యలు చేపట్టి ఎవ్వరిని వాగుదాటకుండా కాపలాగా పెట్టడంతోపాటు హెచ్చరికబోర్డులను ఏర్పాటుచేశారు. స్వయంగా ఎస్ఐ కూడా పర్యవేక్షించాడు. కొత్తగూడ మండలంలోని ముష్మీ, మొండ్రాయి, బుర్కపల్లి గుంజేడుతోగు ,గాదెవాగుల వద్ద రెవిన్యూ సిబ్బందిని కాపలాగా ఉంచారు. నర్సింహుల పేట మండలంలోని కౌసల్యదేవి పల్లి బ్రిడ్జిపై నుండి నీరు ఉదృతంగా పోవడంతో అటువైపుగా ప్రజలు, అదేవిదంగావాహనాలు వెళ్లకుండా ఎస్ఐ స్వయంగా అక్కడే ఉన్నారు.









# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నాం

**ప్రభాతవార్త- హన్మకొండ:**

గత నాలుగైదు రోజుల నుండి ఏకదాటిగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం యావత్తు అప్రమత్తంగా ఉందని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉన్నందున ప్రజలు ఎలాంటి ఆందోళనకు లోనుకావద్దని కలెక్టర్ సీక్తాపట్నాయక్ సూచించారు. వర్షాల పట్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమాయాత్తం చేశామని అన్నారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అందరు తమ తమ కార్యస్థానాల్లోనే అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత సమయంలో ఎరువు కూడా సెలవుల్లో వెళ్లకుండా, పూర్తి అప్రమత్తతో విధులు నిర్వర్తించేలా చూడాలన్నారు. కలెక్టర్ బుదవారం సాయంత్రం మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ మహేందర్జీ, జిల్లా ఉన్నతాధి కారులతో కలిసి జిల్లాలలో భారీ వర్షాల వల్ల నెలకొని ఉన్న పరిస్థితుల గురించి సంబంధిత శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా జరిపారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో ఎడతెరిపి లెకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద పరిస్థితులు ఏర్పడనున్నాయని అన్నారు. గోదావరి నది, చెరువులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నందున, వాటికి దగ్గరలో ఉన్న తీర ప్రాంత ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. వర్షాల కారణంగా రేపు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించినందున ఈత సరదా కోసం పిల్లలు, యువత, చెరువుల, వాగులోకి దిగకుండా, సెల్ఫీలు దిగడానికి, చేపలు పట్టడానికి వెళ్ళొద్దని, జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని, అత్యవసర సాయం కోసం 24 గంటలు పనిచేసే హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

# శిక్షణ పూర్తి చేసుకున్న గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు

## ఐటిడిఏ పీఓ అంకిత్

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూరునాగారం ఆధ్వర్యంలో వివిధ యూత్ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలలో భాగంగా యూత్ ట్రైనింగ్ సెంటర్ మహబూబాబాద్ నందు నిర్వహించిన 3 రకాల కోర్సులలో భాగంగా 30 మంది హోటలన మేనేజ్మెంట్ కోర్స్ శిక్షణను పూర్తి చేసుకున్నటువంటి అభ్యర్థులకు క్రీమ్ స్టోన్, కిన్నెర గ్రాండ్ హైదరాబాదు నందు రూ.12,500, పిఎఫ్, ఇఎస్ఐ, అకామిడేషన్ సదుపాయాలతో వివిధ స్టార్ హోటల్స్ నందు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది. దీనిలో భాగంగా మంగళవారం ఉదయం 11 గంటల నుండి 11:45 నిమిషాల వరకు అంకిత్ ఐఏఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎటురునాగారం శిక్షణను పూర్తి చేసుకుని ఉపాధి ఉన్నటువంటి అభ్యర్థులతో వెబ్ మీటింగ్ ద్వారా వారితో మాట్లాడటం జరిగింది. ఈ మీటింగ్ అభ్యర్థులతో వారు పొందినటువంటి ఉపాధి గురించి వారి యొక్క వేతన వివరాలు గురించి, వసతి సదుపాయాల గురించి అభ్యర్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఉపాధి పొందిన వారిని క్రమం తప్పకుండా మానిటరింగ్ చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ జె.వసంతరావు, జేడీఎం ఎం.కొండలరావు, లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మీకు అండగా-మీ క్షేమం మా బాధ్యత

## జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్

**ములుగు క్రైమ్ ప్రభాతవార్త:**

అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ములుగు జిల్లా ప్రజలు తగిన జాగ్రత్తలతో అప్రమత్తంగా వ్యవహరించాలని, అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని జిల్లా ఎస్పీ గౌష్ ఆలయం ఐపిఎస్ ప్రజలకు తెలియజేశారు. అనుకొని విధంగా ఏదైనా ప్రమాదం ఎదురైతే సహాయానికై వెంటనే డయల్న 100 చేయాలని, లేదా స్థానికంగా ఉన్న సంబంధిత అధికారులకు సమాచారం అందించవలసిందిగా ఎస్పీ కోరారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటుందని, అధికారుల సూచనలు పాటిస్తూ, పోలీసు వారికి సహకరించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు విద్యుత్ తీగలకు దూరంగా ఉండవలెనని, విద్యుత్ స్థంబాలు, ట్రాన్సఫర్మర్స్ ముట్టుకోరాదని, చిన్న పిల్లలను బయటకు అస్సలే పంపరాదని, సాధ్యమైనంతవరకు ఇంట్లో గల ఎలక్ట్రానిక్ వస్తువుల కేబుల్స్ విడిగా ఉంచాలని, పిడుగుపాటు దృశ్య వర్షంలో ఎవరు చెట్ల కింద ఆశ్రయం పొందరాదని, పొలాల వద్దకు రైతులు ఎవరు మొబైల్ ఫోన్స్ తీసుకుపోరాదని, తీవ్రమైన ఈదురు గాలులు, భారీ వర్షాల వలన చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడడం వల్ల రహదారులు, పొలాలపై పడి ఉంటాయని, కావున రైతులు జాగ్రత్తగా గమనించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విలువైన వస్తువులను, ఆహారాన్ని జాగ్రత్త పరుచుకోవాలని, కూలిపోయే స్థితిలో ఉన్న మట్టిగోడలతో ఉన్న ఇల్లులు పాత భవనాలు వెంటనే కాలి చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



# చినుకుపడితే నాగర వాసులకు కునుకు కరువే

**- ఓరుగల్లుకు తప్పని ముంపు ముప్పు - భయం గుప్పిట్లో ముంపు ప్రజలు**

**- మూడు సంవత్సరాలుగా శాశ్వత పరిష్కారం చూపని పాలకులు**



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని లోతట్టు ప్రాంతాలలో చినుకు పడిదంటే చాలు నగ ప్రజలకు కంటి మీద కునుకు కరువుతోంది. చిన్నపాటి జల్లులకే గ్రేటర్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమవుతున్నాయి. వారం పది రోజుల పాటు నీటిలోనే గడపాల్సిన దుస్థితి నెలకొంటుంది. ప్రతి సంవత్సరం వర్షాలు పడిన ప్రతిసారీ ఇదే పరిస్థితి నెలకొన్న పాలకులు, అధికారులు శాశ్వత చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని చెప్పుకోవచ్చు. నగరంలోని ముంపు ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణ పర్మిషన్లు అక్రమ నిర్మాణాలు, నాలాల ఆక్రమణే వరద ముంపుకు కారణమని తెలిపిన అధికార పార్టీ లీడర్ల ఆదేశాలు కారణంగా వారి జోలికి వెళ్లాంటే కొంత మంది బల్దియా అధికారులు భయపడుతున్నారు. తెలంగాణలో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షలాలు పడే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంలో గ్రేటర్ పరిధిలోని లోతట్టు ప్రాంత ప్రజలు ఇల్లు వాకిలి విడిచిపెట్టి మూట, మళ్లె సర్దుకొని పునరావాస కేంద్రాలకు వెళ్లాల్సిందే. ఇక్కడి పరిస్థితి ఎంత అద్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రేటర్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు వర్షం అంటే భయం పట్టుకొంది. వాతావరణ శాఖ అధికారులు తెలంగాణకు రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో జనం భయంతో వనికి పోతున్నారు. ఇప్పటికే కురుస్తున్న భారీ వర్షాలకు నగరంలోని చాలా కాలనీలు జలమయమవుతున్న నేపథ్యంలో భారీ వర్షాలతో ఎలాంటి ముప్పు పొంచి ఉందోనని ఆందోళన చెందుతున్నారు. గ్రేటర్ పరిధిలో సుమారు 1500 కాలనీలు ఉన్నా ఇందులో సగం కాలనీలకు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో చిరు జల్లులకు కూడా ఆయా ప్రాంతాలు నీటిలో మునిగిపోతున్నాయి. వర్షాలు పడిన ప్రతి సారి ఇదే పరిస్థితి ఎరుదవుతున్నా గత ప్రభుత్వాలను పాలకులను నిందించడమే తప్ప ప్రస్తుత పాలకులు, అధికారులు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమయ్యారని విమర్శలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి. కనీసం పై నుంచి వచ్చే వరదను దాసి మళ్లించే ప్రయత్నం కూడా చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. నగరంలో ధ్వంసమైన గొలుసుకట్టు చెరువులు రియల్టర్లు, బిల్డర్ల కారణంగా నగరంలో ఉన్న గొలుసుకట్టు కుంటలు పూర్తి కనుమరుగు కాగా కబ్జాదారుల చేతుల్లో చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. వీటికి తోడు బల్దియా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రధాన నాలాలు కబ్జాకు గురికావడం వల్ల తెలికపాటి వర్షానికే లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయని ప్రజలు బహిరంగా చెప్పుకుంటున్నారు. ఇప్పఇకైనా పాలకులు, అధికారులు స్పందించి లోతట్టు ప్రాంతాలకు ముంపు తిప్పే విధంగా చర్యలు చేపట్టి ప్రజలు హర్షించే విధంగా ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.




## వర్ష బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

భీమదేవరపల్లి జూలై 26 ప్రభాతవార్త:




వర్ష బాధితులను సురక్షిత ప్రాంతాలకు వంగర ఎస్సై వెంకటేశ్వర్లు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను పరిశీలించిన అనంతరం వంగర గ్రామంలోని శిథిలావస్థలో కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లలోనిన వర్ష బాధితులను వారి ఒంధువుల ఇండ్లకు సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం అయినదని వంగర ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగర గ్రామ సర్పంచ్ ఆలూరు రజిత, ఉపసర్పంచ్ రాజు, పంచాయతీ సెక్రెటరీ గుడికందుల మధు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నగరంలో ప్రైవేటు పాఠశాలలు ఇష్టారాజ్యం

**- ప్రభుత్వ సెలవులు ప్రకటించిన పట్టించుకోని ప్రైవేటు పాఠశాలలు**

**- ఓయాసిస్, నాగార్జున స్కూల్స్‌కు ప్రభుత్వ నిబంధనలు వర్తించవా?**

**- సమాచారం అందించిన పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారులు**



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం జిల్లా అధికారుల అండదండలతో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి తమకు నచ్చినట్లు ఫీజులను పెంచడం వారి పాఠశాలలోనే విద్యార్థుల తల్లిదండ్రులు విక్రయించాలని నిబంధనలను అడ్డుపెట్టుకొని పుస్తకాలతో పాటు నోట్‌బుక్స్‌లను కూడా నిర్ణయించిన ధరకే అమ్ముకోవడం ప్రతి ఏటా జరిగే తంతేనని ప్రైవేటు స్కూళ్ల దోపిడి వ్యవస్థను నియంత్రించే విద్యాశాఖ మాత్రం ఎటువంటి అనుమతులు లేకున్నా ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై తగిన తనిఖీలు కాదు కదా ఎవరు ఫిర్యాదు చేసిన కనీసం చర్యలు కూడా తీసుకోకపోవడంపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ పాఠశాలలకు రెండు రోజులు సెలవులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో వరంగల్ నగరంలో దేశాయిపేట రోడ్డులో గల కొన్ని ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వం ప్రకటించిన సెలవు దినాలను ఏ మాత్రం పట్టించుకోకుండా భారీ వర్షంలో పిల్లలు తడుస్తూ ఇబ్బందులు పడుతున్నా కూడా పాటశాలలను నిర్వహించడం పట్ల విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాకుండా ఉదయం నుండి జిల్లా విద్యాశాఖ అధికారికి సంబంధిత అధిఆకరులకు స్థానికులు విద్యార్థి సంఘాలు సమాచారం అందించిన ఫిర్యాదులు చూసిన ఏమాత్రం పట్టించుకోలేదని కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదని వాపోయారు. ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలకు సంబంధిత అధికారులే కొమ్ముకాయడం పట్ల ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## వర్షపు వరదను పరిశీలించిన జెడ్పీటిసి వంగ రవి

భీమదేవరపల్లి జూలై 26 ప్రభాతవార్త:



గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షపు వరదను బుధవారం జెడ్పీటిసె వంగ రవి పరిశీలించారు. దంచి కోడుతున్న వర్షానికి వివిధ గ్రామాల చెరువులను వర్షపు వరదలను చెరువుల నుండి వచ్చే వరద నీటిని పరిశీలించి చెరువులను సందర్శించే రైతులకు వరద ప్రమాదాలు నుండి సురక్షితంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి చాంద్ పాషా గుడి కందుల పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి అతిథి అధ్యాపకుల నియామక ప్రక్రియ వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 26 ప్రభాతవార్త :

పింగిలి ప్రభుత్వ మహిళ కళాశాల (అటానమస్)లో నేడు(గురువారం) జరగవలసిన అతిథి అధ్యాపకుల నియామక ప్రక్రియ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, కళాశాల విద్యా కమిషనర్ ఆదేశాల ప్రకారం రెండురోజులు సెలవులు ఉండటం ద్వారా ఈ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.చంద్రమౌళి తెలిపారు. నియామకాల ప్రక్రియ ఎప్పుడు జరుగుతుందో తరువాత తెలియచేస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

## అభివృద్ధికి అమడదూరంలో రాజీవ్‌నగర్

నర్సంపేట, జులై 26, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో కూత వేటు దూరంలో 17వ వార్డు కుమ్మరి కుంట రాజీవ్‌నగర్ కాలనీలో రోడ్డు డ్రైనేజీ లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని నర్సంపేట యువజన కాంగ్రెస్ నాయకుడు దేశిసాయి కిరణ్‌పటేల్ అన్నారు. వర్షాకాలంలో చెరువులను తలపిస్తున్నాయి. డ్రైనేజీ లేని రోడ్లు, వల్ల దోమలు మురుగు నీరు ప్రవహిస్తోంది. అందున జంతువులు, కళేబరాలు, పాములు, జనవాసంలో తిరుగుతున్నాయి. ప్రజలు బయాందోలనకు గురవుతున్నారు. ఇకనైనా చైర్‌పర్సన్ కౌన్సిలర్, పాలకవర్గ సభ్యులు అధికారులు స్పందించి ఒకనైనా బంగారు బాటలు వేయాలని ప్రజా ప్రతినిధులు, అధికారులను కాలనీ పక్షాన నర్సంపేట యువజన కాంగ్రెస్ నాయకుడు దేశి సాయికిరణన పటేల్ కోరుతున్నారు.

## ఇండ్లలోకి వరదనీరు...

చెన్నారావుపేట, జులై 26, ప్రభాతవార్త



వరద నీరు అంతా ఇండ్లలోకి చేరడంతో స్థానికులు అష్టకష్టాలు పడుతున్న సంఘటన మండలంలోని కట్టయ్యపల్లిలో నెలకొంది. గత పది రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కుంబవృష్టి వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తుండగా రహదారులు సైతం జలమయమయ్యాయి. ఈ సంగతి అలా ఉంటే వరద నీరు అంతా ఇండ్లలోకి రావడంతో కట్టయ్యపల్లి వాసులు పడరాని పాట్లు పడుతున్నారు.

### రోడ్డు నిర్మించారు.. కాల్వలు మరిచారు..

కాగా మండల కేంద్రం నుండి ఉప్పరపల్లి మార్గంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగానే సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. దీంతో వాహనదారులు ఎంతో సులభంగా వెళ్లివస్తున్నారు. రోడ్డు వేయడంతోనే తమకు నీటి కష్టాలు వచ్చాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ ఇరువైపుల కాల్వలు నిర్మించకపోవడం తమకు శాపంగా మారిందంటున్నారు. రోజు రోజుకు వాన పెరుగుతుండటంతో వరద నీరంతా రోడ్డును ఆదునకొని చివరకు ఇళ్లలోకే వస్తుందంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కల్వ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి పనులకు ఆమోదం

నర్సంపేట, జులై 26, ప్రభాతవార్త

పట్టణాభివృద్ధిలో భాగంగా బుధవారం పట్టణంలో నిర్వహించిన పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు అమోదం తెలిపినట్లు చైర్మన్ గుంటి రజిని కిషన్ తెలిపారు. పట్టణంలోని 24వ వార్డు సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్, కల్వార్టుల నిర్మాణం కోసం 14వ ఆర్థిక సంఘం నుంచి 419.12లక్షలు కేటాయించామని తెలిపారు. 2023-24వ సంవత్సరానికి గాను ఇయర్ వేహికిల్, మినీస్టేడియంలో టాయిలెట్స్, బ్లాక్ నిర్మాణం, వాటింగ్ ట్రాకింగ్ చేపట్టుటకు రూపాయలు 40లక్షలు పట్టణ ప్రగతి నుండి ఉపయోగించున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య విభాగంకు రూ.86.5లక్షలు, ఇంజనీరింగ్ విభాగానికి సంబందించి రూ.89లక్షలు, డిగ్రీ కళాశాలలో గ్రావెల్ బిల్లింగ్ కోసం 4.90 లక్షలు, హరితహారానికి 29.74లక్షలు మున్సిపాలిటితో పనిచేస్తున్న సిబ్బందికి రేన్‌కోట్స్ కొనుగోలుకు రూ.2.50లక్షలు కేటాయించినట్లు అదేవిధంగా 33 అంశాలకు సంబందించి అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కమీషనర్ వెంకటస్వామి, ఇతర అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

-డిమాండ్లను నెరవేర్చేదాక సమ్మె విరమించేది లేదు

-నేడు జేపి కార్మికుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి

- జిల్లా జేపిసి నాయకులు దోమల శ్రీనివాస్, మెండల మల్లేష్ వెల్లడి



కాటారం, జూలై 26, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె బుధవారంకు 21వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా పంచాయతీ కార్మికుల జిల్లా జేపిసీ నాయకులు దోమల శ్రీనివాస్, మెండల మల్లేష్‌లు మాట్లాడుతూ..గత 20రోజుల పైబడి నిరవధిక దీక్షలు చేపడుతున్న ప్రభుత్వ యంత్రాంగంలో ఫలితం లేకపోవడం బాధకరమన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వర్షంలో సైతం దీక్షలు కొనసాగుతాయని వెల్లడించారు. తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈనిరవధిక సమ్మెలో జిల్లా జేపిసీ నాయకులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## కాటారం వార్త

## పాగె చంటి పార్థివదేహానికి నివాళులర్పించిన సిఎన్నార్



కాటారం, జూలై 26, ప్రభాతవార్త

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పాగె చంటి గుండెపోటుతో మరణించగా ఆయన పార్థీవ దేహానికి బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి నివాళులర్పించారు. చంటి ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో వారితో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారోత్సవాల నేపథ్యంలో ముమ్మర తనిఖీలు



మల్హర్‌రావు, జూలై 26, ప్రభాతవార్త

ఈనెల 28నుండి ఆగష్టు 3వరకు మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో బుధవారం కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ పెద్దపల్లి-భూపాలపల్లి జిల్లా సరిహద్దులో ఉన్న నాగులమ్మ మూలమలుపు వద్ద గల ప్రధాన రహదారిపై పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రహదారి వెంబడి ఉన్న ప్రధాన కల్వర్టులను తనిఖీలు చేశారు. మండలంలో ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానితులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వారివెంట కొయ్యూర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేని వర్షాలతో నిలిచిన ఓసిపి పనులు



మల్హర్‌రావు, జూలై 26, ప్రభాతవార్త

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రమైన తాడిచర్లలోని టియస్ జెన్కో బ్లాక్-1 ఓసీపీలో ఓబి మట్టి పనులతో పాటు బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయినట్లు ఓసి పనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ ప్రాజెక్టు అధికారులు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. సోమ, మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు అంతర్గతంగా ఉన్న రహదారులు మొత్తం బురదమయంగా మారి ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి బొగ్గు మట్టి వెలికితీత పనులు పూర్తిగా నిలిచిపోయి ఆటంకం ఏర్పడిందన్నారు.

## కల్వర్టులను పరిశీలించిన డిపిఓ ఆశలత



కాటారం, జూలై 26, ప్రభాతవార్త

కాటారం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలోని కల్వర్టులను జిల్లా పంచాయతీ అధికారిణి ఆశలత బుధవారం ఎంపిఓ ఆర్.ఉపేంద్రయ్యతో కలిసి పరిశీలించారు. మండలంలోని ఒడిపిలవంచ కల్వర్ట్ వద్ద ప్రవహించే నీటి ప్రవాహం ఎక్కువగా కావడంతో వెంటనే హెచ్చరిక బోర్డు పెట్టాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అదేవిధంగా ధన్వాడ, పోతులవాయి కల్వర్టులను పరిశీలించి నీటి ప్రవాహం ఎక్కువయితే వెంటనే ట్రాక్టర్‌ని అడ్డుపెట్టించి వాహనాలు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు.

## పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

చెన్నారావుపేట, జూలై 26, ప్రభాతవార్త

పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని కోనాపురం గ్రామంలో నెలకొంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నీరటి రమేష్ అనే వ్యక్తి మస్త్రీ పని చేసేవాడన్నారు. కొద్ది రోజుల నుండి ఎలాంటి పనులు చేయకా మద్యానికి అలవాటు పడ్డారన్నారు. కాగా మద్యం సేవించడం మంచిది కాదని తండ్రి ఐలయ్య మందలించగా క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. వెంటనే స్థానికులు నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడన్నారు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

నర్సంపేట, జూలై 26, ప్రభాతవార్త

క్రిమీ సంహారక మందు తాగి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు బుదవారం ఉదయం మృతిచెందాడు. స్థానిక ఎస్ఐ బొజ్జ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అమృతండాకు చెందిన భుక్య అనిల్(18) పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల కళాశాలకు డుమ్మాకొట్టడంతో తల్లిదండ్రులు కాలేజికి పోవాలని మందలించారు. ఈ నెల 24న రాత్రి భోజనం చేసిన అనంతరం అమ్మమ్మ ఇంటికి వెళ్లి పడుకుంటానని చెప్పి గడ్డిమందుతాగి వచ్చాడు. వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఐటిడిఎ పివో



ఖానాపురం, జూలై 26, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పాత ఇల్లులు కూలిపోయే ప్రమాదం ఉంటుంది కాబట్టి ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని ఐటిడిఏ పీవో అన్నారు. మండలంలోని మంగళవారిపేట గ్రామంలో బుదవారం కూలిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం కేంద్రం మరో రెండు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని రెడ్ అలర్ట్ జారీ చేసినందున ప్రజలందరు అత్యవసర పరిస్థితుల్లోనే బయటికి వెళ్లాలని అన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎవరైనా ఉన్నట్లయితే వారిని వేరే ప్రాంతాలకు తరలించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుభాషిణి, ఎంపిడివో సుమణవాణితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట పొలాలు



పర్వతగిరి, జూలై 26, ప్రభాతవార్త

మండలంలోని కల్లెడ ఆవకుంట శిఖం, ఆయకట్టు భూముల్లో నీటి మునిగిన పొలాలు, కుంటలోకి వరద నీరు భారీగా చేరడంతో మత్తడి నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఇసుక మేటలుగా సాగు భూములు మారుతున్నాయి.

## బొడ్రాయి ప్రతిష్టలో పాల్గొన్న చల్ల దంపతులు



కాటారం, జూలై 26, ప్రభాతవార్త

మండలంలోని గూడురు గ్రామంలో శ్రీభూలక్ష్మీ-శ్రీ లక్ష్మీ సహిత భువనేశ్వరం (బొడ్రాయి) స్వామి ప్రతిష్ట కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, సుజాత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని, అలాగే నియమ నిష్టలతో గ్రామంలో ఏర్పాటు చేసుకున్న బొడ్రాయి ప్రతిష్టాపనతో ప్రజలంతా సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం చల్ల దంపతులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానింపజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పత్తి పంటలో జాగ్రత్తలు తీసుకోవాలి..

-మండల వ్యవసాయాధికారి కె.సతీష్

మహాముత్తారం, జూలై 26, ప్రభాతవార్త

కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతులు పత్తి పంటలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.సతీష్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. పత్తి చేనులో నీరు బయటకు వెళ్లేందుకు కాలువలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత 10గ్రాములు 13-0-45లేదా 19:19:19 అనే నీటిలో కరిగిన ఎరువులను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని తెలిపారు. తెగుళ్ల సోకకుండా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రాముల లీటర్ నీటిని కలిపి మొక్క మొదళ్ల వద్ద నేల తడిచేలా వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా నేల ద్వారా ఎరువులు అందించేటప్పుడు ఎకరానికి 25కిలోల యూరియాతో పాటు 10కిలోల పోటాష్ ఎరువును వేసి పోషకాలు అందించాలని వ్యవసాయాధికారి సతీష్ తెలిపారు.

# కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 26 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో 14విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1356మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ డిమాండ్‌చేశారు. బుధవారం కేయూలోని కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో రిగిన కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుంచి యూనివర్సిటీలో రిలే నిరాఆరదీక్షలు చేయాలని ఇప్పటికే సుమారు




76రోజుల పాటు వివిధ ఆందోళన కార్యక్రమాలు చేసినా కానీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం మూలంగా ఈ పరిస్థితి తలెత్తిందని, ఈ ప్రభుత్వం రెగ్యులరేషన్ కేజీ నుంచి డిగ్రీ వరకు చేశారు. కానీ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకును రెగ్యులరైజ్ చేయకపోవడం శోచనీయం అందుకు శుక్రవారం రోజునుంచి కేయూ పరిపాలన భవనం ముందు రిలే నిరాహారదీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ సెక్రటరీ ఆర్ ప్రసాద్, జేఏసీ కో చైర్మన్‌జరుపుల చందులాల్, కోకన్వీనర్ డాక్టర్ అనిల్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ నాగయ్య, జేఏసీ టెక్నికల్ ఇన్‌చార్జి డా.ఎం.సంగీత్‌కుమార్, డా.మధుకర్‌రావు, డా.కల్పన, స్వప్న, ప్రసన్న, రాణి, లక్ష్మీ, మంజుల, డా.విజయ్‌కుమార్,సంతోష్, శేఖర్, డా.సుధీర్, తరుణ్, రమణబాబు, డా.చీకటి శ్రీనివాస్, చంద్రశేఖర్‌రావు, కిషన్,డాక్టర్ శ్రీధం రావు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వ్యవస్థ అంతా అస్తవ్యస్తం..!

- డ్రైనేజీలు చిన్నాభిన్నం
- అభివృద్ధి అంటే ఏంటీ?
- దండుకోవడం తప్పా ఆదుకోవడమేదీ?
- ఇది పరకాల సెగ్మెంట్ పాలన!

పరకాల- ప్రభాతవార్త:

పరకాల ప్రాంతంలోని ఏ ప్రాంతం చూసినా అంతా అస్తవ్యస్థంగా వ్యవస్థనే కనిపిస్తుంది. సుందరీకరణ పేరుతో పరకాలను అంద విహీనంగా తయారు చేశారు. ఏ వీధి చూసినా కూలీ పోయిన, ముసుకుపోయిన డ్రైనేజీలే సాక్షాత్కరిస్తాయి. నూతనంగా నిర్మితమైన కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు మచ్చుకైనా కానరావు. ఇది పరకాల ప్రాంత అభివృద్ధి. నిధులు విధులవుతున్నాయ్ అంటూ దండుకోవడమే తప్పా పైసా ఖర్చులకు ఇచ్చింది లేదని పరకాల ప్రాంత వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నారు. అప్పులు చేసి పెట్టిన అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు మోక్షం లేదు. పథకాలు ఘనం ఆచరణ శూన్యమని పలువురు సర్పంచ్‌లు అప్పుల బాధతో అలమటిస్తున్నారు. ఇప్పటి వరకు పథకాల పేరా దరఖాస్తు చేసుకున్న వారికి దళిత, బీసీ బంధు, అందలేదు. గతంలోనే దరఖాస్తులు మూడుమెట్లు సమర్పించుకొని మైనార్టీలకు అందించిన రుణ సహాయం లేదు. పింఛన్ పొందే భర్త చనిపోయినా భార్యకు వినంతువు పింఛన్ అందించారు. 57 సంవత్సరాలు నిండిన వారికి ఆసరా పింఛన్



రాదు. నిరుద్యోగ భృతి ఊసేలేదు. ఇన్ని హామీల్లో అమలు చేసింది ఎంత? అందించి ఎవరికి అని సెగ్మెంట్ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీంతో సామాన్యులు అధిక వడ్డీలకు అప్పులు చేసి ఆత్మహత్య పాలవుతున్న పాలకులకు కనువిప్పు కలుగక పోవడం విడ్డూరమే. ఇప్పటికైనా పేదలకింత సహాయం అందిస్తే వారే మిమ్మల్ని ఆదిస్తారు. లేదా ఓటుతో తోకరిస్తారు. కాగా రాబోయే కాలం అదేనా? అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

రాయపర్తి, జూలై 26, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్ డబ్ల్యూఎస్‌శాఖ మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని మైలారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముదిరాజ్ సంఘము ప్రధాన కార్యదర్శి బోయిన చిన్నకుమార్ తల్లి బోయిన యాకయ్య, లింగాల కొమురయ్య తల్లి లింగాల ఉప్పలమ్మ, వెంకటాచారిలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ జిలాన లనాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోస్థానిక సర్పంచ్ లేతాకుల సుమతియాదవ్‌రెడ్డి, రైతు కోఆర్డినేటర్ లేతాకుల మాధవరెడ్డి, పీఏసిఎస్ డైరెక్టర్ గబ్బెట లక్ష్మి యాకయ్య, పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్‌రెడ్డి, ఈదులకంటి రవీందర్‌రెడ్డి, గూడెల్లి వెంకన్న, మహేందర్‌రెడ్డి, రాజురెడ్డి, గూడెల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలి

రాయపర్తి, జూలై 26, ప్రభాతవార్త



మణిపూర్‌లో జరుగుతున్న దురదృష్టకర సంఘటనలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, మణిపూర్ రాష్ట్ర సీఎం రాజీనామా చేసి ప్రభుత్వాన్ని రద్దు చేయాలని తెలంగాణ కార్మిక సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏరుల వెంకటసాయిలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని కోరారు. మణిపూర్‌లో జరుగుతున్న వరుస సంఘటనలపై సిబీఐ విచారణ జరిపి అక్కడి మహిళలకు పూర్తి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండ్ర వెంకన్న, మండల అధ్యఓుడు జలగం రవి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు చెదుపాక ప్రశాంత్, మండల ఉపాధ్యక్షుడు గౌరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి, జూలై 26, ప్రభాతవార్త



మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మినేని సత్తిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో ఆసు పత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి బోయిన చిన్నకుమార్ తల్లిబోయిన యాకయ్య, లింగాల కొమురయ్య, తల్లి లింగాల ఉప్పలమ్మ, వెంకటాచారిలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు అష్రఫ్‌పాషా, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఓ బైకు,గుడుంబా స్వాధీనం

పర్వతగిరి, జూలై 26, ప్రభాతవార్త



వర్ధన్నపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పర్వతగిరి మండల ముంజలకుంట తండాకు చెందిన మాలోత్ రవి అనే వ్యక్తి అక్కడి గుట్టల్లో గుడుంబా కాచి అతడి బైకుపై పెట్టుకొని తరలిస్తుండగా రూట్ వాచ్‌లో భాగంగా ఎక్సైజ్ పోలీసులు అతడిని వెంబడించి,అతడిని అదుపులో తీసుకొని అట్టి గుడుంబా రవాణాను స్వాధీనం చేసుకొని అతిడిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎం స్వరూప తెలిపారు.ఈ తనిఖీల్లో ప్రతిభ యూపిన కానిస్టేబుల్ వెంకటేశు, కానిస్టేబుళ్లు పీ.రమేష్ బాబు, యం.రాజయ్య, అనిల్, డ్రైవర్ శేఖర్‌లను ప్రత్యేకంగా అభినందించారు.




## వర్షాల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా పాటించాలి

- మున్సిపల్ కమీషనర్ శేశాంజన్‌స్వామి

పరకాల, జూలై 26, ప్రభాతవార్త



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా పరకాల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ శేశాంజన స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగులు, వంకలు చెరువుల వద్ద ప్రజలు వెళ్లోద్దని, వివిధ వార్డుల్లో మట్టితో కట్టిన శిథిలావస్థలో ఉన్న పురాతన ఇండ్లను వెంటనే ఖాళీ చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి మున్సిపల్, రెవిన్యూ, అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, వాగులు, బ్రిడ్జీల వద్ద సెల్ఫీలు దిగొద్దన్నారు. పిల్లలు బయటకు వెళ్లినప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. మున్సిపల్ శానీటరీ ఇన్స్పెక్టర్ జవాన్లు అందుబాటులో ప్రజలకు ఉండాలని సూచించారు.

**పురపాలక కంట్రోల్ రూం ఏర్పాటు..**

వర్షాకాలంలో పట్టణ ప్రజలకు సంబంధించిన పారిశుద్ధ్య నిర్వహణ, మురుగు కాల్వలో నీరు నిల్వడం, శిథిలావస్థలో ఉన్న గృహాలు టీవీ కూలిపోవడం విద్యుత్ దీపాలకు సంబంధించిన సమస్యలుంటే వెంటనే మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకురావడానికి మున్సిపల్ కమీషనర్ కోరారు. కంట్రోల్ రూమ్ నంబర్‌కి ఫోన్ చేస్తే వెంటనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

## ప్రాణాలైనా ఇస్తాం.. భూములు ఇవ్వం!

-వెల్లంపల్లిలో ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం



పరకాల, జూలై 26, ప్రభాతవార్త

రహదారుల పేరిట రైతుల పంట భూములను తీసుకోవాలని చూస్తే ప్రాణాలైనా ఇస్తాం... భూములు మాత్రం ఇచ్చేది లేదని భూ నిర్వాసిత రైతులు బుధవారం పరకాల మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో ప్రధాని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ హన్మకొండకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోడికీ భూనిర్వాసిత రైతులు బాదను వివరిస్తూ వినతిపత్రం అందించాలని వెళ్తుంటే ఊరుగొండ వద్ద పోలీసులు నిర్బంధించారని తెలిపారు. కనీసం మంచినీళ్లు తాగుదామన్న బయటికి నావ్వలేదని అన్నారు. ఖమ్మంలోనూ తమ భూముల్లోనే గ్రీన్ ఫీల్డ్ రహదారి కోసం సేద్యపు భూములను పోలీసులు బందోబస్తుతో వెళ్లి రైతులను అగౌరవపరిచి సర్వే చేశారని తెలిపారు. జాతీయ రహదారుల పేరిట రైతుల భూములను లాక్కోవాలని చూస్తే సహించేది లేదన్నారు. రైతు రాజ్యం అంటూనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నారని విమర్శించారు. భూ నిర్వాసిత రైతులందరూ సంఘటితమై నాలుగు జిల్లా ఎమ్మెల్యేలుగా నామినేషన్ వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రరావు, వేణుగోపాల్, నాగభూషణం, జనార్ధన్, సాంబయ్య, రఘు, సూరం అబ్బాడి రవీందర్‌రెడ్డి, సతీష్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 9నుంచి కేయూ దూరవిద్య డిగ్రీ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 26 ప్రభాతవార్త :

కేయూ పరిధిలోని దూరవిద్య డిగ్రీ బీఏ బీకాం బీఎస్సీ పరీక్షలు ఆగస్టు 9నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. డిగ్రీ మూడో సంవత్సరం పరీక్షలు ఆగస్టు 9, 14,18,22, 25,29, సెప్టెంబరు 1,5 తేదీలలో డిగ్రీ రెండవ సంవత్సరం పరీక్షలు ఆగస్టు 10,16, 19,23, 26,30, సెప్టెంబర్ 2 వతేదీలలో డిగ్రీ మొది సంవత్సరం పరీక్షలు ఆగస్టు 11, 17, 21, 24, 28, 31 సెప్టెంబరు 4తేదీలలో నిర్వహిస్తామని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు. మిగతా వివరాలు కేయూ ఎస్‌డీఎల్‌సీఈ వెబ్‌సైట్‌లో చూడగలరని వారు కోరారు.

# డివిజన్‌లో కుండపోత వర్షం



**-నిండుకుండలా జలాశయాలు**

**-పలు రహదారులు ధ్వంసం**

**నర్సంపేట, జులై 25, ప్రభాతవార్త**

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్‌లో చెరువులు మత్తళ్లు పడి వాగులు వంకలు ఉంపొంగుతున్నాయి.ఆయా గ్రామాల మధ్య లో లెవల్ కాజ్వేలకు వరద ప్రవాహం పెరగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. నర్సంపేట మండలంలో పెద్దచెరువు అయిన మాదన్నపేట చెరువు మత్తడి అధికంగా పోస్తుండటంతో నర్సంపేట సమీపంలో వట్టెవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ ప్రవాహం నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి చెన్నారావుపేట, సమీపంలో ఉన్న లో లెవల్ కాజ్వే పై నుంచి అధిక ప్రవాహం పోవడంతో ఈ ప్రధాన రహదారిగుండా రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని గురిజాల గ్రామ సమీపంలో సైతం లోలెవల్ కాజ్వేపై వరద ప్రవాహం ఉధృతంగా వెళుతుండటంతో గురిజాల గుంటూరుపల్లి,గ్రామాల మధ్య రెండు లోలెవల్ కాజ్వేల మధ్య ఉన్న రహదారి వరద కోతకు గురైందని తక్షణమే స్థానిక ఎమ్మెల్యే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని గుంటూరుపల్లి గ్రామ సర్పంచ్ కర్నాటి పర్వతమ్మ కోరారు. ఇదిలా ఉండగా నర్సంపేట, మాదన్నపేట గ్రామాల మధ్య లోలెవల్ కాజ్వేపై ఉధృతి పెరగడంతో ఈ రహదారి గుండా రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక సిఐ పులి రమేష్‌గౌడ్ వరద ప్రవాహాన్ని పరిశీలించి రాకపోకలు నిలిపివేశారు. దీంతో మాదన్నపేట, చంద్రయ్యపల్లి గ్రామాలకు వెళ్లాల్సిన వారు నర్సంపేట నుండి మహేశ్వరం పర్శునాయక్‌తండాల మీదుగా వెళుతున్నారు. వర్ష బీభత్సం వల్ల ఆయా గ్రామాల్లో పాత ఇండ్లు కృంగి పోతున్నాయి. డివిజన్‌లోనే పెద్ద సరస్సుగా భావిస్తున్న సరస్సుకు 24 ఫీట్లు నీటిని చేరుకుంది. ఏ గ్రామంలో చూసిన చెరువులు, కుంటలు, వాగులు జల ప్రవాహంతో కళ కళలాడుతున్నాయి. మరో మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# కమీషనర్ పోడియంను ముట్టడించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు

**నర్సంపేట, జులై 26, ప్రభాతవార్త**

నర్సంపేట మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో చైర్పర్సన్ కమిషన్ పోడియంను కాంగ్రెస్ పార్టీ కౌన్సిటర్లు ముట్టడించారు. బుధవారం నర్సంపేట మున్సిపాలిటీలో నిధుల వివక్ష కొనసాగుతుందని,అభివృద్ధి పనులకు నిధులను సమానంగా కేటాయించాలని చైర్పర్సన్ కమిషనర్ పోడియం వద్ద బైఠాయించి ప్లే కార్డులతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నిరసన తెలిపారు.అనంతరం మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ పట్టణం లో అభివృద్ధి పనులు కొరకు కేటాయిం చిన 4 కోట్ల రూపాయలలో కేవలం 60 లక్షలు మాత్రమే



కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎన్నికైన ప్రాంతాలకు కేటాయించడం తగదని నర్సంపేట పట్టణంలోని ప్రజలందరూ శిస్తు చెల్లిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎన్నికైనా ప్రాంతాలకు అభివృద్ధి నిధులు కేటాయించడం లేదని పట్టణంలోని ప్రజలందరూ చైర్పర్సన్‌కు సమానమే అన్న విషయాన్ని గుర్తెరగాలని,ఎన్నికల వరకే రాజకీయాలు తప్ప అభివృద్ధిలో కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రజా ఆశీస్సులు ఉంటాయని అన్నారు.దశాబ్ది ఉత్సవాలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించాలి తప్ప నర్సంపేట మున్సిపాలిటీ సాధారణ నిధులను కేటాయించడం ఏంటని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎలకంటి విజయకుమార్, బత్తిని రాజేందర్, ముల్కల వినోద సాంబయ్య, పెండెం లక్ష్మి రామానంద్, ఓర్సు అంజలి అశోక్ కుమార్‌లు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**దుగ్గొండి, జులై 26, ప్రభాతవార్త**

గత 20 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేసీ అధ్యక్షులు గాదం రాజాలు కోరారు. బుధవారం సమ్మెలో పాల్గొని వారు నినాదాలు చేశారు. వెంటనే పే స్కేలు అమలు చేయాలని కనీస వేతన చట్టాన్ని గ్రామ పంచాయతీ కార్మికులకు వర్తింప చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అని రకాల సౌకర్యాలను కార్మికులకు అందించాలని చాలి చాలని వేతనాలతో కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పొన్నం రమేష్, చాపర్తి నర్సయ్య, బుచ్చయ్య, పుట్టపాక రాజేందర్, ఎం. రమేష్, సదయ్య, భగనవాన్‌రెడ్డి, జంగం లింగయ్య, కే.లింగమూర్తి, కామిశెట్టి రవి, బట్టు రాజు, కొంగర స్వరూప, బిడుదల రమేష్, కుమార్, స్వామి, దేశపల్లె పాల్గొన్నారు.

## ప్రైవేటు వ్యక్తులను తెచ్చి మాపొట్ట కొట్టొద్దు జీపీ కార్మికులు



**నెక్కొండ, జుల్లై 26, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో గత 21 రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుండటంతో నెక్కొండ మండల గ్రామ పంచాయతీలో అధికారుల ఆధ్వర్యంలో ప్రైవేటు వ్యక్తుల ద్వారా మండలంలో చెత్త తీయించే కార్యక్రమాన్ని సమ్మె కార్యక్రమంలో కొనసాగుతున్న జీపీ కాఇర్మకులు వచ్చి అడ్డుకోవడం జరిగింది. గత 21 రోజులుగా ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేయకుండా మా పొట్ట కొట్టే విధంగా కొత్త నిర్ణయాలు కొత్త ఆలోచనలు చేసినటువంటి క్రమంలో ప్రైవేటు వ్యక్తులను చెత్త ఎత్తించడం అనేది అన్యాయమని, జీపీ కార్మికుల మండల అధ్యక్షులు భూక్య నరేష్ ఆధ్వర్యంలో నెక్కొండలో ప్రైవేటు వ్యక్తులను అడ్డుకోవడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా తక్కువ జీతాలకే పనిచేస్తున్నటువంటి జీతాల తోటే కుటుంబాన్ని గడుపుతున్నటువంటి మల్టీపర్పస్ వర్కర్స్, గ్రామ కార్మికులకు పరిస్థితి అర్ధం చేసుకునే పరిస్థితిలో అధికారులు కానీ యంత్రాంగం లేరని వాళ్ల యొక్క గొడును వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, పాషా, బర్ల రాజు, సతీష్, రాజు, దేవేందర్, రాదాకృష్ణ, వెంకటేశ్వర్లు, భాస్కర్, సాయిలు, మాదారు తదితరులు పాల్గొన్నారు.

## కూలీల కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి



**నర్సంపేట, జులై 26, ప్రభాతవార్త**

1948 కనీస వేతనాల చట్టం ప్రకారం రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన దరలకు అనుగుణంగా కూలీల కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని కార్యాలయంలో నమిండ్ల స్వామి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈసంధ్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతన చట్టాన్ని దృష్టిలో పెట్టుకొని కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని అన్నారు. 2013లో ఉమ్మడి రాష్ట్రంలో కనీస వేతనాల చట్టాన్ని సవరించి ఆరోజు ధరలకు అనుగుణంగా రేట్లు పెంచారని కానీ తొమ్మిదేండ్ల తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయ కార్మికులు నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు. గ్రామాలలో కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని ఇప్పటికైనా పెరిగిన నిత్యవసర ధరలను దృష్టిలో పెట్టుకొని రోజువారి కూలీలు పెంచాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోల సాంబయ్య, దుగ్గొండి మండల కార్యదర్శి పుచ్చకాయల నర్సింహారెడ్డి, ఈదునూరి వెంకన్న, మాదాసి యాకుబ్, పొగులోజు శారధ, రవి, కొత్తపెల్లి మాధవి, కవిత, రజిత, రాధ, లక్ష్మిలు పాల్గొన్నారు.




## మల్టీపర్పస్ కార్మికుల వేతనపెంపుపై కార్మికుల హర్షం

**- ఎమ్మెల్యే పెద్ది, మున్సిపల్ కమీషనర్‌కు కృత్ఞతలు**



**నర్సంపేట, జులై 26, ప్రభాతవార్త**

నర్సంపేట మున్సిపల్ మల్టీ పర్పస్ కార్మికులకు వెయ్యి రూపాయల వేతనం పెంపుతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి, మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజినీ కిషన్‌కి, పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మేడే సందర్భంగా తెలంగాణరాష్ట్రంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న శానిటేషన్, మల్టీపర్పస్ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న వేతనంకు అదనంగా వెయ్యి రూపాయలు పెంచాలని ప్రకటించడం జరిగింది. నర్సంపేట మున్సిపాలిటీలో 130 మంది శానిటేషన్ కార్మికులకు తక్షణమే వర్తించే విధంగా పాలకవర్గం కౌన్సిల్ ఆమోదంతో పెరిగిన వేతనాలు ఇవ్వడం జరుగుతుంది. మిగతా 60మంది మల్టీపర్పస్‌లో పనిచేస్తున్న (ఎలక్ట్రిషన్, వాటర్ సప్లే, వాటర్ లీకేజ్, ఆఫీస్ అటేండర్స్, హరితహారం) కార్మికులకు కూడా ఈ జీవో వర్తింపజేయాలని ఎమ్మెల్యే పెద్ది దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వారికి కూడా 1000 రూపాయల వేతనం పెంచుతూ ఈ రోజు జరిగే జనరల్ బాడీ సమీవేశంలో కౌన్సిల్ ఆమోదానికి పెట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ గుంటిరజినీ కిషన్‌కి కమీషనర్ పాలకవర్గానికి చెప్పడం జరిగింది. అందుకు సహకరించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్‌కి కమీషనర్, పాలకవర్గానికి కార్మికవర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుంటి కిషన్, బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హమాలి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి లక్ష్మీనారాయణ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాదాసి నర్సింగరావు, నాయకులు నాయిని సతీష్, రంజిత్, మురళి, చంద్రమోహన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో కూలిన ఇండ్లు



**చెన్నారావుపేట, జులై 26, ప్రభాతవార్త**

భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో ఇండ్లు కూలినట్లు బాదితులు తెలిపారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న ఎడతెరిపి లేని భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తుండగా జనజీవనం అస్తవ్యస్థమయ్యారు. దీంతో భారీ వర్షాలకు బోజర్వు గ్రామంలోని గడ్డల రాజు పెంకుటిల్లు కూలిందన్నారు. ఆ సమయంలో ఎరువు లేకపోవడంతో ప్రమాదం తప్పిందన్నారు. పేద కుటుంబానికి చెందిన ఇల్లు కూలడంతో వారు తీవ్రంగా నష్టపోయారన్నారు. అలాగే కోనాపురం, అక్కల్‌చెడ, కాల్‌నాయక్‌తండాలో సైతం ఒక్కొక్కరి చొప్పున ఇండ్లు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. కాగా ఇండ్లు కూలిన బాదితులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## వర్షంలో సైతం కొనసాగుతున్న సమ్మె

**చెన్నారావుపేట, జులై 26, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ కార్మికులు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమ్మెను కొనసాగించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు, న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవదిక సమ్మె బుధవారం నాటికి 21వ రోజుకు చేరుకుంది. ఓ వైపు విరామం లేకుండా వర్షాల్లో సైతం కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వం సత్వరమే సమస్యలు పరిష్కరించాలని వారు పేర్కొన్నారు. సమ్మె యదావిధిగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్, రాజు, శ్రీను, రమేష్, పాషా, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనండి

### జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి



**ములుగు, జూలై 26, ప్రభాతవార్త :**
ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు గోదావరితో పాటు ములుగు జిల్లాలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయని, ఈ సమయంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. అధికారులకు, పార్టీ శ్రేణులకు ఆమె బుధ˘వారం ఫోన్ చేసి సహాయక చర్యలు సమన్వయంతో చేపటా ్టలని తెలిపారు. మొదట ఆమె జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో ఫోన్‌లో మాట్లాడి ములుగు జిల్లాలోని వర్షాపాత వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంగపేట మండలం కుదుముల లక్ష్మీనారాయణ, ఏటూరునాగారం సునిల్ కుమార్, కన్నాయిగూడెం సుబ్బుల సమ్మయ్య, వాజేడు రామ కృష్ణారెడ్డి, వెంకటాపురం రాంబాబు వంటి గోదావరి పరివాహక ప్రాంత మండలాలలో తీసుకోవాల్సిన పునరావాస చర్యల గురించి స్థానిక తహసీల్దార్లతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అదే విధంగా మండలాల్లోని వరద ముంపు ప్రాంతాలను గుర్తించి వారికి సహాయక చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## వర్షానికి కూలిన ఇల్లు



**వెంకటాపురం(నూగూరు), జూలై 26, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పాత్రాపురం గ్రామానికి చెందిన గార నీలంకి చెందిన ఇల్లు మంగళవారం రాత్రి ఒక్కసారిగా కుప్పకూలింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో దెబ్బదిన్న ఇల్లు కులడంతో కుటుంబం నిరాశ్రయులు అయ్యారు. ఇల్లు కుప్పకూలే ముందు శబ్దాలు రావడంతో అప్రమత్తం అయిన కుటుంభసభ్యులు అందరు బయటికి రావడంతో ప్రాణాప్రాయం తప్పింది. పేద కుటుంబం అయిన మాకు ఇల్లే ఆదారం అని అది కోల్పోవడంతో కన్నీటిపర్యంతం అయ్యారు అధికారులు ప్రభుత్వం నుండి సాయం అందేలా కృషిచేయాలని కోరారు. ఓడబలిజసేవాసంఘం తరుపున గ్రామస్తులు అందరు కలిసి 10500 ఆర్ధికసాయం ఆకుటుంబానికి అందజేశారు.

## ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు

– వారికి అన్ని విధాలుగా అండగా నిలిచిన స్థానిక కార్పొరేటర్



**ప్రభాతవార్త– పోచమ్మమైదాన్**
గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్లోని ఎన్టీఆర్‌నగర్, సాయినగర్, బృందావన కాలనీలు పూర్తిగా నీటమునిగాయి. జలదిగ్భందంలో చిక్కుకున్న కాలనీ వాసులకు స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ సాహసోపేతంగా వరద నీటిలో దిగి సహాయక సిబ్బందితో కలిసి సురక్షిత ప్రాంతాలకు తరళించిన అనంతరం డివిజన్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో స్థానిక ప్రజలకు భోజన వసతితో పాటు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వారికి అన్ని విధాలుగా ఉండగా నిలిచారు. వీరితోపాటు సహాయకచర్యల్లో ఏసీపీ బోనాల కిషన్, సిఐ ఎన్‌వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది దగ్గరుండి బాదితులను మానవత్వాన్ని చాటుకున్నారు

## మృతునికి కుటుంబానికి బియ్యం అందజేత



**దుగ్గొండి, జులై 26, ప్రభాతవార్త**
మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన నేదురి రవి అకాల మృతిచెందగా నిరుపేద కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు 50 కేజీల బియ్యాన్ని వంగేటి అశోక్‌కుమార్ 50 కేజీల బియ్యం అందించారు. గ్రామ ఎంపిటిసి చింత లావణ్య యుగేందర్ 3వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ముఖ్య సీనియర్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మరమ్మత్తులు చేయించిన సిఐ

**నెక్కొండ, జులై 26, ప్రభాతవార్త**
నెక్కొండ నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారిలో పెట్రల్ బంక్ దగ్గర భారీ వర్షాలతో కల్వార్టుకు ఇరు పక్కలా కోతలు పడి పెద్దపెద్ద గుంటలు ఏర్పడి బస్సులు, వాహనాలు వెళ్లకుండా తీవ్రమైన ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటన్న నేపథ్యంలో నెక్కొండ సిఐ హాతీరామ్ యుద్ధ ప్రాతిపాదికన జేసీపీతో గుంతలను పూడ్చి దారిని ఏర్పాటు చేశారు. ఈ సహాయక చర్యల్లో పోలీస్ కానిస్టేబుల్లు సోమ్లానాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 31న ప్రాంతీయ సంఘ సహకార కళాశాల ఏర్పాటు భూమిపూజ

– ఏర్పాట్లును పరిశీలించిన చీఫ్‌విప్



**ప్రభాతవార్త– హన్మకొండ:**
ములుగురోడ్డులోని సునీల్ గార్డెన్స్‌లో ఈ నెల 31వ తేదిన ప్రాంతీయ సంఘ సహకార సంఘం కళాశాల ఏర్పాటుకు భూమి పూజకు సహకార వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రానున్న సందర్భంగా అట్టి ఏర్పాట్లను ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ బుదవారం పరిశీలించారు. ఒక్కరి కోసం అందరు– అందరి కోసం ఒక్కరు అనేనినాదంతో జిల్లా వ్యాప్తంగా అనేక రంగాల వారు సహకార సంఘాలుగా ఏర్పడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కరికి ఒకరు అండగా నిలబడుతూ సహకార సంఘాలని బలోపేతం చేశారని తెలిపారు. అదేవిధంగా సహకార సంఘాల విజ్ఞప్తి మేరకు సహకార కళాశాల ఏర్పాటు కొరకు మంత్రి వర్యులు నిరంజతన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్‌ని కోరిన వెంటనే హన్మకొండ అంబేద్కర్ భవన్ ప్రక్కన స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. కావున కళాశాల ఏర్పాటు కొరకు ఈనెల 15వ తేదిన భూమి పూజ కార్యక్రమం అనంతరం అంబేద్కర్ భవన్‌లో సహకార సంఘాల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, కార్పొరేటర్లు విజయలక్ష్మి, సురేందర్, నర్సింగ్, కల్పలత, సూపర్‌బజార్, ఎండి. జగన్మోహన్‌రావు, కల్పలత, సూపర్‌బజార్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ షఫీ, సహాకర సంఘ కళాశాల ప్రిన్సిపాల్ యాకుబ్, సహకార సంఘం పాల్గొన్నారు.

## లాల్‌బహుదూర్ కాలేజీలో వంతెనను సందర్శించిన దాస్యం వినయ్‌భాస్కర్

**ప్రభాతవార్త– హన్మకొండ:**
గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ములుగు రోడ్డులోని లాల్‌బహదూర్ కళాశాల నుండి నాలా ఉదృతంగా ప్రవహిస్తుండడంతో ఆ దాటికి నాల వంతెన దెబ్బతిని ప్రమాదకరమైన స్థాయిలో ఉందని కళాశాల యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ దృష్టికి తీసుకురాగా హుటాహుటిన సంఘటన స్థలాన్ని సందర్శించి వంతెనను పరిశీలించి అందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామి ఇచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ అరుణ, డిహెచ్ రావు, స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి, సురేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలి

**ప్రభాతవార్త– హన్మకొండ:**
ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెసనల్ కోర్సులు చదువుతున్న బీసీ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హరిత కాకతీయ హోటల్‌లో జరిగే బీసీ నాయకులు సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలలో ఐఐటి ఎన్ఐటి త్రిబుల్ ఐటీ ఐఐఎంలలో సీటు సాధించిన బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజురియంబర్మెంట్ చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తాన్నాం అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ చదివే చదివే బీసీ విద్యార్థులకు చెల్లించే ఫీజులపై పెట్టిన పదివేల లోపు ర్యాకు నిబంధనలను ఆంక్షలను ఎత్తివేసి బీసీ విద్యార్థులకు కూడా ప్రభుత్వం పూర్తిగా ఫీజు రియంబర్స్మంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ధారబోయిన సతీష్, నూతనకంటి ఆనందం, జితేందర్, యశ్వంత్‌యాదవ్, వినయ్‌చారి, వేణుచారి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## లక్ష్మీదేవిపేటలో గుండెపోటుతో రైతు మృతి


### సింగిల్ విండో డైరెక్టర్‌కు పితృ వియోగం

### వర్షాన్ని లెక్కచేయక అంత్యక్రియల్లో పాల్గొన్న గ్రామస్థులు



**వెంకటాపూర్, జూలై 26, ప్రభాతవార్త :**
మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ఎంబటి ఐలయ్య (70) గుండెపోటుతో మంళవారం రాత్రి మరణించారు. అర్ధరాత్రి సమయంలో గుండెనొప్పి రావడంతో స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ వైద్యుడి వద్ద ప్రథమ చికిత్స చేయించి పరకాల పట్టణానికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సూచన మేరకు వరంగల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉండగా పెద్ద కుమారుడు కెటిపిపిలో విధులు నిర్వహిస్తుండగా, చిన్న కుమారుడు లక్ష్మీదేవిపేట పీసీఏసీఎస్ డైరెక్టర్ పనిచేస్తున్నారు. ఐలయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న బంధువులు, మిత్రులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## 31 ఫీట్లకు చేరిన రామప్ప నీటి మట్టం




**ములుగు, జూలై 26, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలో ప్రధాన జలాశయం రామప్ప సరస్సు 31 ఫీట్లకు నీటి మట్టం చేరుకుంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రామప్ప చెరువులోకి నీరు వచ్చి చేరడంతో నీటి మట్టం పెరుగుతూ వచ్చింది. ఈ క్రమంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మేడి వాగు, రాళ్ల వాగు లు ఉప్పొంగి ప్రవహించడంతో వరద నీరు అధికంగా చేరుకుంది. కాగా మండలంలోని బూర్గుపేట గ్రామ శివారులోని మారేడుగొండ చెరువు నిండి బుధవారం ఉదయం మత్తడి పడుతుంది.

## వాగులో గల్లంతైన వ్యక్తి మృతి



**వెంకటాపురం(నూగూరు), జూలై 26, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బోదాపురం పంచాయతీలో గల సీతారాంపురం గ్రామానికి చెందిన బోగ్గుల బండి(78) చేపలవేట కోసం పెదవాగు వద్దకు వెళ్ళాడు తన వద్ద గాలాల కోసం వాగులో దిగడంతో వాగు ఉదృతంగా ఉండి ప్రవాహనిక కోట్టుకుపోయాడు విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు, గ్రామస్తులు, పోలీసులు ఏర్పాటు చేసిన బృందంతో వాగు వెంట మంగళవారం రాత్రి వరకు గాలించిన అచూకీ లభ్యంకాలేదు భుధవారం ఉదయం నుండి తిరిగి గాలింపు చర్యలు చేపట్టడంతో ఉదయాన్నే మృతదేహం లభ్యం అయింది. లభ్యమైన మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. చేపలవేటకి అని వెళ్ళి మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి అధిక వర్షాలతో వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నందున తగిన జగ్రత్తలు తీసుకోవాలని చేపలవేటకు వెళ్ళద్దు అని పోలీసులు సూచించారు.

హెచ్ఎన్‌కే–13 రైటప్: బాదితులకు స్నాక్స్ అందిస్తున్న రావు పద్మ

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన రావు పద్మ

**ప్రభాతవార్త– హన్మకొండ:**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 29వ, 49, 53వ డివిజన్ల పరిధిలోని, వడోస్‌కాలనీ, సమ్మయ్యనగర్, హంటర్‌రోడ్డు, సాయినగర్, ముంపుకు గురైన తదితర ప్రాంతాలను బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ పరిశీలించారు. అనంతరం సంతోషిమాత గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందంగౌడ్, డివిజన్ అధ్యక్షులు యాదగిరి రఘు, జగన్, నాయకులు నర్సింగ్, పవన్, గౌతం తదితరులు పాల్గొన్నారు.

# వాన వరద



మహబూబాబాద్ జిల్లా గూడూరు వద్ద వంతెన పై ప్రవహిస్తున్న పాకాలవాగు

పాకాల సరస్సు

దూసముద్రం

24 అడుగులకు చేరుకున్న పాకాల సరస్సు

వరంగల్, కరీమాబాద్ మల్లు స్వరాజ్యం సాగర్

హన్మకొండ

హన్మకొండ ఇండ్లల్లోకి చేరిన వర్షపు నీరు

వరద తీవ్రతను పరిశీలిస్తున్న సిపి ఎ వి రంగనాథ్

వరంగల్ రామన్నపేట నగర్‌లో మేయర్ విజిట్

హన్మకొండ

జనగామ వార్త

# వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**- గ్రామాల్లోపరిశుభ్రత పాటించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అలాగే ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. బుధవారం జనగామ జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఇతర జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలు అందించాలన్నారు. జిల్లాలో వంతెనెలు, రహదారులు దెబ్బతినకుండా పంచాయతీరాజ్, రోడ్ల భవనాల శాఖ, నేషనల్ హైవే సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో రిజర్వాయర్లు, చెరువులకు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు, నష్టాలు లేవని తెలిపారు. విద్యుత్ అంతరాయం, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో, మున్సిపల్‌లో ప్రతీ ఇంటి వద్ద పరిశుభ్రత పాటిస్తూ డ్రైనేజీలో పేరుకపోయిన చెత్తా చెదారాన్ని తొలగించాలని తద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మిక సిబ్బంది పెంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ మైనార్టీ బీసీ తదితర అన్ని సంక్షేమ హాస్టల్‌లలో పరిశుభ్రత పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు రాకుండా చూసుకోవాలని తెలపారు. జిల్లాలో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇండ్లు, రోడ్లు, భవనాలు, వంతెనలు, నష్టపోయిన పంట వివరాలు క్షేత్రస్థాయిలో సర్వేనిర్వహించి నివేదిక సిద్ధం చేయాలన్నారు. గ్రామాల్లో అంటువ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా ఇంటింటి సర్వే నిర్వహించి వారికి తగిన మందులు, సూచనలు ఇవ్వాలని గ్రామస్థాయిలో ఏఎన్ఎం, ఆశ ఇతర వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, అంగన్‌వాడీ కేంద్రాలలో నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలు, ఆస్తి పశువుల ప్రాణనష్టం వివరాలు సిద్ధం చేయాలని, జిల్లాలో ఎక్కడెక్కడ వంతెనలు రోడ్లు నిర్మాణం కోసం శాశ్వత పరిష్కారం కోసం మంత్రి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. అనంతరం చంపక్‌హిల్స్‌లోని మాత శిశు సంరక్షణ కేంద్రంను సందర్శించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశుసంరక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని సాధారణ ప్రసవాల ప్రోత్సాహకం, కార్పోరేట్‌స్థాయిలో ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యసదుపాయాలు ప్రభుత్వం కల్పించిందని, వాటిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈసందర్భంగా ప్రసవించిన వారికి కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని ఒకరోజు అత్యధిక డెలివరీలు చేసి రోగులకు వైద్యసేవలు అందించిన వైద్యులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రమాణాలు, మూల్యాంకన చట్రంపై శిక్షణ

జనగామ టౌన్, జూలై 26 ప్రభాతవార్త :



స్థానిక ఏకశిల బీఈడీ కళాశాలలో జిల్లా విద్యాశాఖ జనగామ ఆధ్వర్యంలో శాలాసిద్ధి (పాఠశాల ప్రమాణాలు, మూల్యాంకనం చట్రం) రెండురోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ప్రారంభించారు. జనగామ జిల్లాలోని ఎంపికచేయబడిన 31పాఠశాలల నుంచి 72మంది ఉపాధ్యాయులు ఈ శిక్షణకు హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలల్లో గల భౌతిక వనరులు, ఉపాధ్యాయ సన్నద్ధత, విద్యార్థుల సామర్థ్యాలు, సమాజ భాగస్వామ్యం లాంటి అంశాలలో ఆయా పాఠశాలలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకుని రాబోయే సంవత్సరంలో అభివృద్ధి ఏ విధమైన ప్రణాళికలు రచించాలో తెలుసుకున్నట్లు తెలిపారు. అకాడమిక్ మానిటరింగ్ అధికారి బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్లు ఆజామోహియుద్దీన్, ఆర్.అనిల్, నవీన్, సోమరాజు, వెంకటేశ్వర్లు వ్యవహరించారు.

## మార్కెటింగ్ మండల సమైక్య నూతన కార్యవర్గం ఎన్నిక

లింగాలఘణపురం, జూలై 26 ప్రభాతవార్త :



లింగాలఘణపురం మండలకేంద్రంలోని దీప్తీ ఫంక్షన్‌హాల్‌లో శుభాంజలి పరస్పర సహాయ సహకార పొదుపు పరపతి, మార్కెటింగ్ మండల సమైక్య నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా 14వ వార్షిక మహాసభ నిర్వహించారు. నూతన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షురాలుగా కాటం రమ్యశ్రీ(బండ్లగూడెం), ఉపాధ్యక్షురాలుగా కానుగంటి ఎల్లమ్మ(వనపర్తి), కార్యదర్శిగా బొజ్జం సునీత(నెల్లుట్ల), సహాయ కార్యదర్శిగా నూకల లక్ష్మీ(నెల్లుట్ల), కోశాధికారిగా మమత(నాగారం)లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో శుభాంజలి మండల సమాఖ్య కార్యవర్గం అధ్యక్షురాలు దేవరాయ సంధ్య, ఉపాధ్యక్షురాలు పి.అరుణ, కార్యదర్శి జి.రేణుక, సహాయ కార్యదర్శి ప్రమీల, కోశాధికారి అరుణ, అధికారులు డీపీఎం అనిల్, సమ్మక్క, వరలక్ష్మీ, ఏపీఎం శంకరయ్య, రవి, సీసీఎస్ శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వేముల శ్రీమతిరెడ్డి, మల్లేశం, వివిధ గ్రామాల పాలకవర్గం వీఓలు హాజరయ్యారు.

## సిద్దేశ్వరాలయంలో హుండీ లెక్కింపు

బచ్చన్నపేట, జూలై 26 ప్రభాతవార్త :

మండలంలోని కొడ్వటూరు సిద్దేశ్వరాలయంలో హుండీ ఆదాయం రూ.2,62,341ల ఆదాయం వచ్చినట్లు ఆలయ నిర్వహణాధికారి వంశీ తెలిపారు. లెక్కింపు అనంతరం మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి వచ్చిన ఆదాయం అని తెలిపారు. అనంతరం తలనీలాలు పోగు చేసుకునే హక్కు వేలం నిర్వహించగా రూ.2.11లక్షలు, కొబ్బరిముక్కల వేలం 60వేలు పాటపాడారు. హుండీ లెక్కింపునకు దేవాదాయ నల్గొండ డివిజన్‌పరిశీలకులుగా సుమతి హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, ఆలయ సిబ్బంది చల్లా రాజేందర్‌రెడ్డి, మధు, క్రాంతి, భానుప్రకాష్, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సంఘమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయాల అభివృద్ధికి కృషి

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

పాలకుర్తి, జూలై 26 ప్రభాతవార్త :



పురాతన ఆలయాల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పురాతన మసీదు దర్గా, పీరీల మసీదు పునర్నిర్మాణం కోసం పాలకుర్తికి చెందిన ప్రముఖులు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖమంత్రి దయాకర్‌రావును ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా మంత్రి వెంటనే స్పందించి రూ.5లక్షలు మసీదు దర్గాకు రూ.5లక్షలు పోచమ్మ గుడి ప్రహరీ కొరకు రూ.5లక్షలు పీరీల మసీదు కోసం మంజూరు ఇప్పించారు. మంత్రిని కలిసిన వారిలో సర్పంచ్ వి.యాకాంతరావు, పార్టీ అధ్యక్షుడు కె.కరుణాకర్‌రెడ్డి, నాయకులు బండి కొండయ్య, రేపాల అశోక్, దాసరి మధు, మామిండ్ల యాకయ్య, చిట్యాల మహేష్, జీడి సమ్మయ్య, జీడి ఉప్పలయ్య, ఎండి.యాకూబ్, మామిండ్ల సందీప్, గాదెపాక హరీష్, చిట్యాల రుణ్, ఏనుగుతల హరీష్ పాల్గొన్నారు.

## ఛత్రపతి సాహుమహరాజ్ సేవలు శ్లాఘనీయం

పాలకుర్తి, జూలై 26 ప్రభాతవార్త :

రిజర్వేషన్ల వ్యవస్థను కల్పించిన ఛత్రపతి సాహు మహరాజ్‌సేవలు శ్లాఘనీయమని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ అన్నారు. బుధవారం రిజర్వేషన్లు కల్పించి ఆమోదించిన రోజు సందర్భంగా మండలకేంద్రంలో ఛత్రపతి సాహు మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి సాహు మహరాజ్ సేవలను స్మరించుకుందామని ఆశయసాధనలో ముందు కెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్.రత్నం, జి.సాంబయ్య, బి.సిద్దయ్య, ఉపేందర్, పి.భాస్కర్, చెరిపెల్లి కుమార్, రంజిత్‌కుమార్, బాబు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కడియం

రఘునాథపల్లి, జూలై 26 ప్రభాతవార్త :



మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి బుధవారం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అనంతరం గీత కార్మికుడు తొలుపునూరి యాదయ్య ఇటీవల తాటిచెట్టుపైనుంచి పడిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో రైతుసమన్వయ సమితి సభ్యులు మారజోడు రాంబాబు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెంచు రమేష్, మాజీ సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు పెండ్లి మల్లారెడ్డి, అశ్వరావుపల్లి గ్రామసర్పంచ్ తూముకుంట్ల సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకడియంను కలిసిన మహిళా సంఘాల సభ్యులు

చిల్పూర్, జూలై 26 ప్రభాతవార్త :



మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా మహిళ సంఘాల సభ్యులు కలిశారు. ఈసందర్భంగా మహిళ కమ్యునిటి భవనం, ఎస్సీ కమ్యునిటి భవనాలు మంజూరు చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కడియంశ్రీహరి తన సీడీఎఫ్ నిధుల నుంచి మహిళా కమ్యునిటి భవనం కోసం రూ.10లక్షలు, ఎస్సీ కమ్యునిటి భవనంకోసం రూ.10లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సాదం నర్సింహులు, సీపలు రజిత, మాదవి, మహిళాసంఘాల సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సంకల్ప రథయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 26 (ప్రభాతవార్త) :** తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 28న జనగామ జిల్లాపరిషత్ కార్యాలయం వద్దనుంచి ప్రారంభం కానున్న పాదయాత్రను బహిరంగ సభను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణమూర్తి కోరారు. బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద యూనియన్ నాయకులు పాత పెన్షన్ సాధనసంకల్ప రథయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఉద్యోగులను పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడి దారులుగా మార్చి ఉద్యోగుల వృద్దాప్య భవిష్యత్తును పెట్టుబడిదారి తలారి చేతిలో పెట్టిన ఈ దళారి పెన్షన్ విధానం సీపీఎస్ విధానాన్ని అంతమొందించాలనే పంతంతో చేపడుతున్నదే పాత పెన్షన్ సంకల్ప రథయాత్ర అని అన్నారు.




ఈ రథయాత్ర ఈనెల16న గద్వాల్ జిల్లా అలంపూర్ నుంచి ప్రారంభమైందని ఆ యాత్ర ఈనెల 28న జనగామకు చేరుకుంటుందని పేర్కొన్నారు. ఈ రథయాత్రతోపాటు పాదయాత్ర జనగామ జిల్లా కేంద్రంలోని చౌరస్తా వరకు కొనసాగి అకనకడ సభ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. యూనియన్ సభ్యులు పెద్దఎత్తున పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, ఆర్ఐ అర్జున్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుచ్చన్న, లింగమూర్తి, జిల్లా కోశాధికారి సునీల్‌కుమార్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ భూములను పరిరక్షించాలి

**- అసిస్టెంట్ కమిషనర్ మహేందర్‌కుమార్**

**బచ్చన్నపేట, జూలై 26 (ప్రభాతవార్త) :**



జిల్లాలోని దేవాలయ పరిధిలో ఉన్న భూములను పరిరక్షించాలని దేవాదాయ, ధర్మాదాయశాఖ నల్గొండ జిల్లా సహాయ కమిషనర్ మహేందర్ కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి ఆలయంలో ఈవో వంశీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామివారి పరిధిలో ఏఏ గ్రామంలో ఎన్ని ఎకరాల భూమి ఉందో వివరాలు తెలుసుకుని వాటిని పరిరక్షించాలన్నారు. భూములకు హద్దులు నిర్ణయించాలని, ఫెన్సింగ్ వేయాలన్నారు. ఇన్‌స్పెక్టర్ సుమతి, ఈవో లక్ష్మీప్రసన్న, వంశీ, టెంపుల్ సూపరింటెండెంట్ వెంకటయ్య, సిబ్బంది చల్లా రాజేంద్రరెడ్డి, మధు మోహన్, రాములు, రమేష్, లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖిలాషాపూర్ హైస్కూల్‌ను సందర్శించిన ఎన్నారై

**రఘునాథపల్లి, జూలై 26 (ప్రభాతవార్త) :** ప్రభుత్వ పాఠశాలను ప్రతీ ఒక్క విద్యార్థి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని ఎన్నారై ఐటీ సొల్యూషన్ ఆర్కిటెక్ నీలా భాస్కర్ అన్నారు. బుధవారం మండలంలోని ఖిలాషాపూరన హైస్కూల్‌ను కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు రావడంతో తన కుటుంబ సభ్యులతో సొంతూరుకు రావడం జరిగిందని ఆయన తెలిపారు. పాఠశాలను సందర్శించి పాఠశాలకు కావాల్సిన మౌళిక సదుపాయాలపై చర్చించారు. తన కుమారుడు నీల వైభవ్ రచించిన క్యాప్టన్ కాటాస్ట్రాఫీస్ గ్రేట్ కాటాస్ట్రాఫీ, డిక్రిస్టల్స్ ఆఫ్ రైలక్స్ పుస్తకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భగవాన్‌రెడ్డికి అందించి లైబ్రరీలో విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. అనంతరం విద్యార్థుల కోరిక మేరకు సుమారు 200మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఇంతకుముందు కూడా ఇలాగే పాఠశాలకు బ్యాడ్మింటన్‌కోర్టు, కొన్ని ఎలక్ట్రానిక్ వస్తువులు పాఠశాలకు అందించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట లక్ష్మీ నీల, సుజయ్ నీల, మునిగెల అంజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉరితాళ్లతో నిరసన తెలిపిన జీపీ కార్మికులు

**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 26 (ప్రభాతవార్త) :**



గ్రామపంచాయతీ కార్మికులు డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం సమ్మె శిబిరంలో జీపీ కార్మికులు మెడలకు ఉరితాళ్లు వేసుకుని నిరసన తెలిపారు. ఈసందర్భంగా జేఏసీ మండల అధ్యక్షుడు కందాలోజు రాజు మాట్లాడుతూ నిత్యావసర ఖర్చులు పెరిగి చాలీ చాలని జీతాలతో తమ కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కనీస వేతనం 19వేలు అమలు చేయాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేసి పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా పదిలక్షలు ప్రకటిస్తూ తక్షణమే జీవో విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలు తీర్చాలంటూ 21రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికులను చర్చలకు పిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గురువారం కలెక్టరేట్‌ను ముట్టడి చేస్తామని సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల మండల జేఏసీ కార్యదర్శి రావుల జగన్నాథం, కాసాని పెద్దులు, ఇస్లావత్ రాజశేఖర్, రాజు, అనిల్, లాజర్,బోసు రాజేంద్రప్రసాద్, కుంభం రాజు, వినయ్, గుర్రం పెంటమ్మ, గోవిందులక్ష్మీ, సింగపురం కొమురమ్మ, పీరమ్మ పాల్గొన్నారు.

## అర్హులందరికి డబుల్‌బెడ్‌రూంలు కేటాయించాలి

**పాలకుర్తి, జూలై 26 (ప్రభాతవార్త) :** అర్హులైన అందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కేటాయించాలని బహుజన్ సమాజ్‌పార్టీ జనగామ జిల్లా ఇన్‌చార్జి రత్నం అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు అర్హులైన పేదలందరికి వెంటనే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని నియోజకవర్గం అధ్యక్షుడు జి.రవికుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసీల్దార్ పాల్‌సింగ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో డబుల్‌బెడ్‌రూమ్‌లు నిర్మించి ఎవరికి కూడా కేటాయించకుండా ఉత్సవ విగ్రహాలుగా ఉంచారని ఆయన అన్నారు. వెంటనే గూడూరు గ్రామంతోపాటు అన్ని గ్రామాలలో కట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులకు అందచేయాలని, లేనిపక్షంలో బహుజన్ సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులతో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సిద్దయ్య, పి.భాస్కర్, ఉపేందర్, చెరిపెల్లి కుమార్, రంజిత్‌కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## ఈనెల 28న జరిగే ఏసీరెడ్డి వర్ధంతిసభను జయప్రదం చేయండి

**పాలకుర్తి, జూలై 26 (ప్రభాతవార్త) :**



ఈనెల 28న జిల్లాకేంద్రంలో జరిగే తెలంగాణ సాయుధపోరాట యోధులు ఏసీరెడ్డి నరసింహారెడ్డి 32వ వర్ధంతి సభనుజయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న మండలకార్యదర్శి మాచర్ల సారయ్య పిలుపునిచ్చారు. బుధవారం రాజీవ్‌చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో ఏసిరెడ్డి వర్ధంతి కరపత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు హాజరై మాట్లాడుతూ ఏసిరెడ్డి నరసింహారెడ్డి త్యాగాల స్పూర్తితో మండలంలో పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు పాటుపడాలని అన్నారు. బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీపీఎం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ.రాఘవులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం సీఐటీయు నాయకులు సోమ అశోక్‌బాబు, ముస్కు ఇంద్రారెడ్డి, రాజు, కొమురయ్య, వెంకన్న, భాస్కర్‌రెడ్డి, సమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

**చిల్పూర్, జూలై 26 (ప్రభాతవార్త) :**



చిల్పూర్ మండలం బీజేపీ మండల నాయకులు బుధవారం ఎమ్మెల్సీ కడియంశ్రీహరి నివాసంలో కడియం సమక్షంలో బీజేపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. చిల్పూర్ మండలంలోని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బోగం శ్రీనివాస్, మహిళ మోర్చ అధ్యక్షురాలు భోగం లావణ్య బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ నాయకులు ఎడవెల్లి కృష్ణారెడ్డి, సర్పచ్ కొంగరి రవి, ఉపసర్పంచ్ బబ్బుల వంశీ, గ్రామశాఖ అధ్యక్షుడు వెన్న మాధవరెడ్డి, కడియం యువసేన మండల అధ్యక్షులు ఎడవెల్లి విజయ్, వార్డుసభ్యులు భోగం రాజేందర్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిటీ హాల్‌కు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్సీ

**చిల్పూర్, జూలై 26 (ప్రభాతవార్త) :**



మండలంలోని మల్కాపూర్‌లో ఎస్సీ కమ్యునిటిహాల్ నిర్మాణం కోసం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మల్కాపూర్ గ్రామస్తులు కమ్యునిటి హాల్ నిర్మాణంకోసం ఫండ్స్ మంజూరు చేయాల్సిందిగా కోరగా సానుకూలంగా స్పదించిన కడియం శ్రీహరి తన సీడీఎఫ్ నిధులనుంచి రూ.5లక్షలు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ కొంగరి రవి, ఉపసర్పంచ్ బొబ్బిలి వంశీ, వెన్నె మాధవరెడ్డి, ఎడవెల్లి విజయ్, భోగం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రి సత్యవతి రాథోడ్

**-వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**-ఎలాంటి నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు**

**-క్షేత్రస్థాయిలో పర్యటించి పక్కాగా వాస్తవ పరిస్థితిని అంచనా వేయాలి**

**-టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడిన మంత్రి సత్యవతి రాథోడ్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జిల్లాలో ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం యావత్తు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర గిరిజన స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ బుధవారం అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్థవంతంగా ఎదుర్కునేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది అందరూ తమ తమ కార్యస్థానాల్లోనే అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడూ సమీక్షించాలని, ప్రజలకు అవసరమైన సహమక చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుత సమయంలో ఎవరూ కూడా సెలవుల్లో వెళ్లకుండా, పూర్తి అప్రమత్తతో విధులు నిర్వర్తించేలా చూడాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టి, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. యుద్ధ ప్రాతపదికన పనరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా సత్వర చర్యలు తీసుకోవాలని, వరద ఉధృతి తగ్గిన వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. కంట్రోల్ రూంలకు వర్ష ప్రభావిత ప్రాంతాలు నుండి ఏదైనా సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సిబ్బందిని సమాయత్తపర్చాలని మంత్రి అధికారులకు తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో కుంభవృష్టి కురియడంతో చెరువులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నం దున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా చేపలు పట్టే వారు, ఈత సరదా కోసం పిల్లలు, యువత చెరువులు, వాగులోకి దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

*భూపాలపల్లి రూరల్, జూలై 26, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆలోతు రాకేష్ జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యలయంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి టిపిసీసీ సభ్యులు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు హజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్‌ను కలిసి జిల్లా ఎస్పి కరుణాకర్

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పుల్లా కరుణాకర్ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛాలను అందజేశారు. అనంతరం ఇరువురు అధికారులు పలు అంశాలపై చర్చించారు.

## సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలి

**-కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్**

*భూపాలపల్లి రూరల్, జూలై 26, ప్రభాతవార్త*



గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ కోరారు. రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా ఎక్కడి చెత్త అక్కడే కుళ్లిపోతుందని, అనేక రకాల రోగాలు సంభవించే ప్రమాదం నెలకొందని, ప్రజలు వ్యాధుల భారిన పడకుండా ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరించి వారిని రెగ్యులరైజ్ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు.

## గణపురం ఎస్సైగా మచ్చ సాంభమూర్తి

*గణపురం, జూలై 26, ప్రభాతవార్త*

గణపురం మండలం నూతన ఎస్సైగా మచ్చ సాంభమూర్తిని నియమించారు. ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లాలో ఎస్ఐగా విధులు నిర్వర్తించిన సాంభమూర్తి బదిలీపై గణపురం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించనున్నారు.



## చినుకు పడితే చిత్తడే..

**-మారోడ్డుకు మోక్షం కలిగేనా..?**

*రేగొండ, జూలై 26, ప్రభాతవార్త*

చినుకు పడితే చిత్తడే అన్నట్లుగా, రోడ్డు ఇగ బాగుపడేది ఎప్పుడో అని నిజాంపల్లి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2014సంవత్సరంలో అప్పటి కాంట్రాక్టర్ ఆరూరి రమేష్ గోరికొత్తపల్లి నుండి వసంతపూర్‌కి తారు రోడ్డు వేయడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా ఆరోడ్డుకు ఎలాంటి మరమ్మతులకు నోచుకోలేకపోయింది. ఈవిషయంపై సర్పంచ్, ప్రజలు అనేకసార్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లిన ఎలాంటి ఫలితం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఈరోడ్డు మార్గానికి మరమ్మతులు చేపట్టి రోడ్డు వేయాలని ఆకాంక్షిస్తున్నారు. చినుకు పడితే ప్రయాణం చేయాలంటే ఎక్కడ గుంత ఉందో తెలియని అయోమయంలో వెళ్లాల్సిన పరిస్థితి ఎదుర్కోంటున్నామని పేర్కోన్నారు. ఈఎన్నికల వరకైనా రోడ్డుకు మోక్షం కలుగుతుందో లేదోనని గ్రామస్తులు భావిస్తున్నారు. రోడ్డుపైన వాహనాలు ఊయ్యాల జంపాల అన్నట్లుగానే ఉన్నది, ఈరోడ్డు మోక్షం కలుగున లేకపోతే మాగ్రామస్థులు చేసుకున్న పాపమా..అనే ధీనస్థితిలో ఆవేదన వెలిబుచ్చుతున్నారు.



## జిల్లాకు నలుగురు నూతన ఎస్ఐలు

*భూపాలపల్లి క్రైం, జూలై 26, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు నలుగురు నూతన ఎస్ఐలు నియామకమయ్యారు. ఈమేరకు బుధశారం ఐజి చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి ఠాణ మొదటి ఎస్ఐగా ఏటురునాగారం ఠాణ అటాచ్డ్‌లో ఉన్న సిహెచ్ శ్రావణ్ కుమార్‌కు పోస్టింగ్ ఇచ్చారు. టేకుమట్ల ఠాణ ఎస్ఐగా మంచిర్యాల సిసిఎస్ విభాగంలో పని చేస్తున్న గట్ల సుధాకర్, గణపురం ఠాణ ఎస్ఐగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పని చేస్తున్న మచ్చ సాంభమూర్తిని నియమించారు. దీంతో పాటు ములుగు జిల్లా హెడ్ క్వార్టర్‌లో పని చేస్తున్న సురేష్‌కు భూపాలపల్లి జిల్లా విఆర్‌లో పోస్టింగ్ ఇస్తూ ఐజి ఉత్తర్వులు వెలువరిచారు.

## 61ఏళ్ల నిబంధనను తొలగించాలి

*భూపాలపల్లి రూరల్, జూలై 26 ప్రభాతవార్త*

61 ఏళ్ల నిబంధనను తొలగించి వీఆర్ఏ వారసులకు న్యాయం చేయాలని వీఆర్ఏలు కూనమల్ల వరుణ్‌క్రిష్ణ, గుండ శ్రావణ్,సతీష్, నాగరాజు, కుమార్, శ్రీనివాస్‌లు అన్నారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వీఆర్ఏ వారసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇన్నాళ్లుగా తామంతా విధులు నిర్వర్తించినప్పటికి తమకు సరైన న్యాయం జరగడం లేదన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

*బచ్చన్నపేట, జూలై 26 ప్రభాతవార్త :*

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని శ్రీనిధి రీజనల్ మేనేజర్ నిర్మల అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని ఐకేపీ భవనంలో రచన మండల సమాఖ్య ఆధ్వర్యంలో అన్ని గ్రామాల వీవోఏలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు రుణాలను సకాలంలో చెల్లించి ఇంకా అధిక మొత్తం రుణాలను పొందవచ్చని సూచించారు.

## కావాలి మదన్న..రావాలి మదన్న...అనే నినాదంతో సాగిన సిరికొండ వర్గీయులు

**-మార్మోగిన లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణం**

*రేగొండ, జూలై 26, ప్రభాతవార్త*

భూపాలపల్లి నియాజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదన చారి భూపాలపల్లి 2024ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని సిరికొండ వర్గీయులు, అభిమానులు రేగొండ మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కావాలి మదన్న..రావాలి మదన్న అనే నినాదంతో మండలంలోని వివిధ గ్రామాలలో సిరికొండ వర్గీయులు పాల్గొని ప్రత్యేక పూజలు



నిర్వహించి సిరికొండ వర్గీయులు లెంకల రాజిరెడ్డి మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా గ్రామంలో నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కరించే మార్గాలను అన్వేషించి పరిష్కరించుకునే విధంగా ఉన్నత అధికారులను సైతం ముకుమ్మడిగా చేసి సమస్యలను పరిష్కరించే విధంగా ముందుండి పోరాడిన యోధుడు సిరికొండను మల్లీ భూపాలపల్లి ఎమ్మెల్యేగా చూడాలని ప్రజలు, సిరికొండ వర్గీయులు, అభిమాన సంఘాలు టికెట్ రావాలని వివిధ మండలంలోని గ్రామాలకు చెందిన అభిమానులు చాటుకున్నారు. ఈకార్యక్రమంలో గోపు భిక్షపతి, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్, మాజీ ఎంపిపి ఈర్ల సదానందం, సూర్య నర్సింగరావు, బోయిన వినోద్, ప్రచార కార్యదర్శి వావిలాల రమేష్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మడికంటి మహేందర్, మడికంటి ప్రభాకర్, గోగుల అశోక్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు నడిపెల్లి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు మాటలకే పరిమితం: బలరామ్‌నాయక్

### - మున్సిపాలిటి అభివృద్ధిలో శూన్యం

*మహబూబాబాద్, జూలై26, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ నాయకులు మాటలకే పరిమితమయ్యారని చేతల్లో శూన్యం అని మాజీ కేంద్రమంత్రి పొరిక బలరాంనాయక్ అన్నారు. గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మున్సిపాలిటి పరిధిలోని 20వ వార్డు పత్తిపాక రోడ్డులో వీదులను నాయకులతో కలసి బుధవారం సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల క్రితం పత్తిపాక రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించి ఇంతవరకు పూర్తిచేయకుండా బిఆర్ఎస్ నాయకులు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డాడు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం కమీషన్‌ల కొరకే పనులు చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క రోడ్డు వెడల్పు చేయడానికి ఇంకెన్ని సంవత్సరాలు తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. రోడ్డుపై వెళ్లే వాహనాలు గుంతలలో పడిపోయిన సంఘటలు అనేకం ఉన్నాయి. కాలినడక ప్రజలు రోడ్డుపై నడువాలంటే రోడ్డుపై నీరు నిల్వ ఉండడంతో ఎక్కడ కాలు పెడితే ఎ గోతిలో పడుతామో అని భయాందోళనలో బిక్కుబిక్కుమంటూ నడుస్తున్నారన్నారు. రోడ్ల పనులు సరిగా పూర్తిచేయకపోవడం వలన ప్రక్కన ఇండ్లలోకి నీరు వెళ్లడంతో ప్రజలు తీవ్ర



ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నిలిచిన నీటిలో దోమలు, పందులు స్వైరవిహారం చేయడంతో వచ్చే దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులు మహబూబాబాద్‌ను అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఇదేనా వారు చేసిన అభివృద్ధి అని ఎద్దేవా చేశారు. ఇటీవల మున్సిపాలిటికి ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంగా అభివృద్ధి పనులకు రూ.50కోట్లు కేటాయించారని అట్టి నిధులు ఎటుపోయాయని ఆరోపించారు. మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డుల్లో ఇదే దుస్థితి ఉందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు ఒక్కసారి వార్డులను తిరిగి చూడాలని సూచించారు. అప్పుడే ప్రజలు పడే బాధలు తెలుస్తాయని అన్నారు. రోడ్డువెడల్పులో ఇళ్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఒక మంత్రి, ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఇంతమంది అధికారపార్టీ నాయకులున్నా మహబూబాబాద్ మున్సిపాలిటి



అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. వీటన్నింటికి కారణం అధికార పార్టీ నాయకులు, అధికారుల వైఫల్యమే అన్నారు. జిల్లా అధికార పార్టీ నాయకుల వర్గపోరుతో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందని ఆయన ధ్వజమెత్తారు. గతంలో నేను కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధే ఇప్పటికి కనిపిస్తుందని కొత్తగా వారు చేసిందేమి లేదని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ నాయకుల పాలనలో ప్రజలు విసిగివేసారి ఉన్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహబూబాబాద్ జిల్లాను, మున్సిపాలిటిలోని ప్రతి వార్డును సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి జగన్, నాయకులు బానోత్ సక్రాం, ఎండి అరుణ్, విజయ్, తాళ్లపల్లి అజయ్, హతిరాం, బాలరాజు, శోభన్, మహేందర్, గౌతమ్, సంజీవ తదితరులు ఉన్నారు.




## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

*మహబూబాబాద్ (నెహ్రూసెంటర్) జులై 26 ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యంలో ఈ నెల 30న జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో ఉదయం 8గంటలకు ప్రారంభమవుతాయని 12 సంవత్సరాలు పై బడిన క్రీడాకారులకు జిలాలన స్థాయి జావెలిన్ త్రో,100మీ,400మీ పోటీలు నిర్వహించి.ఉత్తమప్రతిభ కనపబరిచిన వారిని అగస్టు 7న హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూస్టేడి యంలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి రెండవ నేషనల్ ఎఎఫ్ఐ జావెలిన్‌డే స్పోర్ట్స్ మీట్‌కు ఎంపిక చెయనున్నట్లు జిల్లా కార్యదర్శి బానసాగమణి బుదవారం తెలిపారు.పూర్తి వివరాలకుకార్యదర్శిని సంప్రదించవచ్చు

## ఘనంగా కార్గిల్ దివాస్ ఉత్సవాలు

*మరిపెడ, జూలై26, ప్రభాతవార్త*



మున్సిపాలిటి కేంద్రంలోని కార్గిల్‌స్థూపం వద్ద బుధవారం కార్గిల్ సైనిక స్మారక సంఘం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గాదె రాంబాబు అధ్యక్ష తన కార్గిల్ దివాస్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వీరమరణం పొందిన సైనికులకు పుష్పగుచ్ఛం వేసి ఘన నివాళులు అర్పించారు. యువత దేశాన్ని రక్షించడంలో ముందువరుసలో ఉండి సైనికుల్లో చేరాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి



*మహబూబాబాద్ రూరల్, జూలై26, ప్రభాతవార్త*

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న తొలిమెట్టు శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు నేర్పించడంలో ప్రతి ఉపాధ్యాయుడు కృషిచేయాలన్నారు. ప్రభుత్వం అందించిన పిరియడ్‌ప్లాన్స్, అభ్యాసదీపికలను సద్వినియోగం చేసుకోవాలని డిస్టిక్ రిసోర్స్ పర్సన్‌లకు సూచించారు. సిఎంఒ మైదాన్ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జిల్లాస్థాయిలో పొందిన శిక్షణను తూచాతప్పకుండా మండలస్థాయిలో ఉపాధ్యాయులకు అందించి వారిలో విశ్వాసాన్ని పెంపొందించి విద్యార్థుల సంక్షేమానికి పాటుపడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్‌గా రమేష్, సారంగం, మహేష్, యాదగిరి, ప్రవీణ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉద్యమించి హైలెవల్‌బ్రిడ్జిని సాధించుకుందాం

*గార్ల, జులై26 ప్రభాతవార్త:*

పాఖాల యేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం మండలంలో ప్రధానసమస్య కావడం యేండ్ల తరబడి రాంపురం, మద్దివంచ పంచాయితీల ప్రజలు అరిగోస పడుతున్నఐక్యంగా ఉద్యమించి బ్రిడ్జి నిర్మాణాన్ని సాధించుకోవాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధానకార్యిదర్శి బాణోత్ దేవేందర్ సూచించారు. బుధవారం పిడిఎస్‌యు మండల కమిటి ఆద్వర్యంలో చెక్‌డ్యాం వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు యేండ్ల తరబడి పంచాయితీల ప్రజలు పడుతున్న ఇబ్బందులు క్షేత్రస్థాయిలో తెలుసుకొని నిధులు మంజూరు చేయించి నిర్మాణానికి కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జినిర్మాణం చేపట్టాలని అనేక పర్యాయాలు అధికారులకు వినతి పత్రాలు అందించడమే కాక మద్దివంచ ,రాంపురం గ్రామాలు మీదుగా తహాశీల్దార్ కార్యాలయం వరకు పార్టి ఆద్వర్యంలో పాదయాత్ర నిర్వహించి కోరడం జరిగిందని, అందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు పడుతన్న ఇబ్బందులను ఆలకించి ప్రభుత్వం అంచనా వేసి నిధులు మంజూరు చేసి నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు వినయ్, ప్రవీణ్, అశోక్, రాంబాబు, తదితరులున్నారు.

## ఫైలేరియా బాధితులకు వస్తువుల పంపిణీ



*మహబూబాబాద్, జూలై26, ప్రభాతవార్త*

ఫైలేరియా బాధితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ప్రభుత్వం అందిస్తున్న ఐదు ఉపకరణాలను జిల్లా కలెక్టర్ శశాంక జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ ఆధ్వర్యంలో బుధవారం బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సరఫరా చేస్తున్న వస్తువులను క్రమంతప్పకుండా వినియోగించుకొని ఉపశమనం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా ప్రొగ్రాం అధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి, ఉప వైద్యాధికారులు మురళీధర్, అంబరీష, ఉమగౌరి, హెల్త్ ఎడ్యుకేటెడ్ పురుషోత్తం, ఎంపిహెచ్ఎస్ ఫైముద్దిన్, సబ్‌యూనిట్ ఆఫిసర్ గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



*కురవి, జూలై26, ప్రభాతవార్త*

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని స్టేషన్ గుండ్రాతిమడుగు వద్ద వరద ఉధృతి పెరిగిన ఆకేరువాగును బుధవారం తహశీల్దారు రఫియుద్దిన్ అధికారులతో కలసి సందర్శించారు. ఎడతెరిపిలేని వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తప్పా బయటకు వెళ్లాలని, విద్యుత్ స్థంభాలను తాకవద్దని సూచించారు. రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం బావుల వద్దకు వెళ్లవద్దన్నారు. ఆయన వెంట ఎంపిడివో సరస్వతి తదితరులు ఉన్నారు




## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



*మహబూబాబాద్, జూలై26, ప్రభాతవార్త*

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ మండల, పట్టణానికి చెందిన 23మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను, 20మందికి రూ.3,86,000/- సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ బుధవారం అందజేశారు. ప్రతి పేద కుటుంబానికి మేలు జరుగాలనే సంకల్పంతో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకంతో కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందుతుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో లేని చికిత్సలకు కూడా సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఆర్థికంగా ఆదుకుంటున్నామన్నారు. సిఎం కేసీఆర్‌ను మరోసారి ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, ఎండి ఖాసీం, తేళ్ల శ్రీను, గోగుల రాజు, నాయిని రంజిత్, రాజశేఖర్, చిట్యాల జనార్ధన్, సుదగాని మురళి, రఘు, బాలు, బారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నకు కంప్యూటర్ సైన్స్‌లో డాక్టరేట్

*మహబూబాబాద్ రూరల్, జూలై26, ప్రభాతవార్త*



ఖమ్మం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అద్యాపకునిగా పనిచేస్తున్న ఎల్డి వెంకన్నకు కంప్యూటర్‌సైన్స్ విభాగంలో పిహెచ్‌డి అవార్డు అందుకున్నాడు. డాక్టర్ అమిత్‌సింగ్ల పర్యవేక్ష ణలో కళాశాల విద్యార్థులపై సోషల్ నెట్‌వర్కింగ్ ప్రభావం(దిఎంపిరికల్ స్టడి) అనే అంశంపై పరిశోధన చేసినందుకు రాజస్థాన్‌కు చెందిన సన్‌రైజ్ యూనివర్సిటీ పిహెచ్‌డి ప్రధానం చేసింది. మహబూబాబాద్ జిల్లాలోని బలపాలకు చెందినఅతిపేద నిరక్ష్యరాస్యత కుటుంబంలో జన్మించిన వెం కన్న పాఠశాల విద్యను బలపాలలో, ఇంటర్మీడియెట్ విద్యను ఖమ్మంలోని స్కాలర్స్ కళాశాలలో, డిగ్రీ విధ్యను సాధన డిగ్రీ కళాశాలలో పూర్తిచేసిన తర్వాత కాకతీయ యూనివర్సిటీ నుండి పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ విద్యను ఖమ్మంలోని సెయింట్ లారెన్స్ కళాశాలలో పూర్తిచేశారు. అవార్డు అందుకున్న సందర్భంగా ఖమ్మం మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, అద్యాపకులు, సిబ్బంది, బందుమిత్రులు, గ్రామస్థులు వెంకన్నను అభినందించారు.

# వర్షాలపట్ల అధికారులు అప్రత్తమంగా ఉండాలి : మంత్రి సత్యవతి రాథోడ్

నెల్లికుదురు, జూలై 26, ప్రభాతవార్త

జిల్లాలో భారీవర్షాలు కురుస్తున్న నేపద్యంలో వాగులు,వంకలు నీటితో కళకళలాడుతూ పొంగుతున్న దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రగిరిజన స్త్రీ,సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం మండలంలోని వావివాల,రావిరాల శివారు మహాబాద్.. నెల్లికుదురు రహాదారిపై ప్రవహిస్తున్న నీటి ఉదృతిని, నెల్లికుదురు..తొర్రూరు మండలాల మద్య ఉన్న కాచికల్..మడిపెల్లి శివార్లలో ఉన్న ఆకేరు వాగు నీటి ఉదృతిని బ్రిడ్జిపై నిలపడి జిల్లా కలెక్టర్ శశాంక,ఎస్పీ శరత్‌చంద్ర ఫవార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... వర్షాల వలన వరదతీవ్రత ఉదృతంగా ఉండి రోడ్లపై నీరు ప్రవహిస్తున్నందున ప్రజలు అవసరాల మేరకు తప్ప బైయటకు రావోద్దని,



మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొదని, ప్రజలు విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, రైతులు వర్షాలు తగ్గేవరకు వ్యవసాయ బావులు, పంపుసెట్ల ఉండె విద్యుత్ పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు ఎప్పడికప్పడు అప్రమత్తంగా ఉంటూ ఏలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నందున జిల్లాలో పరిస్దితి అదుపులో ఉందని,ప్రజలు ఏలాంటి అందోళలన చెందొద్దని తెలిపారు. తహశీల్దార్ యోగీశ్వర్‌రావు, నీటిపారుదుల అధికారి సమ్మిరెడ్డి,స్ధానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి తదితరులున్నారు.

# ఏజెన్సీ నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన అనిల్

**-అంతర్జాతీయ మహాసభలో**

**అనిల్‌రెడ్డికి అరుదైన అవార్డు**

**-ప్రపంచ దేశాల్లో తెలంగాణకే పెద్దపీట**

భద్రాచలంటౌన్ ప్రభాతవార్త:

ధర్డ్ వరల్డ్ కాంగ్రెస్ ఆన్ నేషనల్ ట్రెడిషనల్ మెడిసిన్ మహాసభలు హోలీస్టిక్ మెడిసిన్ రిసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగాయి.





ఈ మహాసభకు ప్రపంచ దేశాల నుండి 600 మంది సాంప్రదాయ వైద్యులు హాజరయ్యారు. హెచ్ఎంఆర్ఎఫ్ డైరెక్టర్ ఆఫ్ జనరలన దీపక్ రౌత్, వరల్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ షేక్ సుభాని, పిహెచ్‌సిసి ఫౌండర్, డైరెక్టర్ ఆఫ్ జనరల్ ప్రొఫెసర్ డాక్టర్ పిఎస్ సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అంతర్జాతీయ సాంప్రదాయ వైద్య మహాసభలకు ముఖ్యఅతిధులుగా ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ అడ్జడికేటర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఐఎఎస్, నేపాల్ దేశానికి చెందిన డాక్టర్ రామ్ ఆధార్ యాదవ్(హెల్త్ మినిస్ట్రీ), అనంత్ బిరధర్ మినిస్ట్రీ ఆఫ్ ఆయుషి, సిబి లోహ్యా టెక్నికల్ అడ్వైజర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాంప్రదాయ వైద్యంతో ఎటువంటి జబ్బునైనా నయం చేయవచ్చునని, ఇప్పటికే ప్రపంచమంతా సాంప్రదాయ వైద్యం వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ఔషద మొక్కల పెంపకం, వాటి గుణాలు రోగి జబ్బుల లక్షణాలు సాంప్రదాయ వైద్యంపై ప్రత్యేక కథనాలు అందించి అనేకమంది రోగులకు అవగాహన కల్పించేలా చేసి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్రం నుండి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డిని నేపాల్ దేశానికి చెందిన డాక్టర్ రామ్ ఆధార్ యాదవ్ చేతుల మీదుగా కోవిడ్ పురస్కార్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అనిల్‌రెడ్డి మాట్లాడుతూ.. అనేక దేశాల నుండి వచ్చిన వందల మంది సాంప్రదాయ వైద్యుల మధ్య తెలంగాణ రాష్ట్రం నుండి నన్ను గుర్తించి సత్కరించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ అంతర్జాతీయ సాంప్రదాయ వైద్య మహాసభల్లో ఇండియా, యూకే, బంగ్లాదేశ్, నేపాల్, సింగపూర్, శ్రీలంక, పిలిపియన్స్, కెనడా, ఆస్ట్రేలియా, మలేషియా, ఇండోనేషియా నుండి మహాసభలకు డెలిగేట్స్ పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన మంత్రి ఎర్రబెల్లి

తొర్రూరు,జులై 26,ప్రభాతవార్త

నియోజకవర్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నేను అభివృద్ధి చేస్తున్నానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని మండల అధ్యక్షుడు జక్కుల రామ్‌రెడ్డి అన్నారు.గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వర్షాకాలంలో వరద ఉదృతికి కంటాయపాలెం లో మనిషి చనిపోతే కంటయపాలెం చెరువు అలుగుపై బ్రిడ్జి కట్టిస్తామని చెప్పి నేటికి సంవత్సరం అవుతున్న అతిగతి లేదన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో చెరువుల కట్టలకు బుంగలు పడితే రిపేర్ చేయని మంత్రి ఎన్నికలు వస్తున్నాయని చెరువులను సందర్శించడం సిగ్గుసేటు అని విమర్శించారు. అంతేకాకుండా తొర్రూరు నర్సంపేట ప్రధాన రహదారిపై గుర్తుర్ దగ్గరలో ఐ లెవెల్ బ్రిడ్జి నిర్మానించాల్సిన అవసరం ఉన్న ఇప్పటివరకు ఎటువంటి నిర్మాణం చేపట్టకపోవడంతో వర్షాకాలంలో రాకపోకలు బందు కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.రబీలో పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం ఇవ్వకపోవడం



దురదృష్టకరమన్నారు.ఝున్సీ రెడ్డికి భయపడి 100 పడకల ఆసుపత్రి మంజూరైనట్టు పత్రికలో ప్రచారం చేసుకోవడం గతంలో మీరు ఇచ్చిన హామీలు ఫైర్‌స్టేషన్,సబ్‌రిజిస్టర్ ఆఫీస్,ఎస్‌టిఒ ఆఫీస్ నీటి మూటలుగానే మారిపోయాయి. తొర్రూరు పట్టణంలో ఉన్న ప్రధాన చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ తీర్చిదిద్దుతా అని గొప్పలు చెప్పిన చెరువు కట్ట తెగే పరిస్థితిలో ఉన్న ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజలు ఆలోచించాలని ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక ఝాన్సీ రెడ్డి మీద టూరిస్ట్ వస్తూ ఉంటారు పోతూ ఉంటారని అనే ముందు అసలు టూరిస్టు దయాక్‌రావు అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్‌రెడ్డి,జిల్లా ముఖ్యనాయకులు మేకల కుమార్,కంచర్ల వెంకటాచారి,కందాడి అచ్చిరెడ్డి,చిత్తలూరి శ్రీనివాస్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుంచు సంతోష్, ఎస్టీసెల్ అధ్యక్షులు రవి నాయక్,బీసీ సెల్ అధ్యక్షుడు దీకొండ మధు,యూత్ అధ్యక్షుడు అభిరామ్,సురేందర్ తదితరులు పాల్గోన్నారు.

## తొర్రూరు వార్త

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. విపత్కర సమయాల్లో సహాయం కోసం డయల్ 100కు లేదా దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని అన్నారు. వాగులు,వంకలు, నదుల వదద వరద ప్రవాహ ఉదృతి ఎక్కువగా ఉన్న దృష్ట్యా వాటి వద్దకు ఎవరూ వెళ్లవద్దాన్నారు. వర్షంలో ప్రయాణం చేయాల్సి వచ్చినప్పుడు రోడ్లపై నీరు ప్రవహించే చోట అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే బలమైన గాలులు సమయంలో విద్యుత్ తీగలు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్స్‌కు దూరంగా ఉండాలని అన్నారు. వరద ఉదృతితో రోడ్లు తెగపోయనా, ఉదృతర ప్రవహించినా చోట్లకు ఎవరూ వెళ్లవద్దని సూచించారు.

# ముంపు గ్రామాలకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భారీ వర్షాలు, వరదల వల్ల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని గోదావరి ముంపు గ్రామాలలో ఉన్న ప్రజలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అధికారులను డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలో ఆ పార్టీ కార్యాలయం వద్ద సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ముంపు ప్రాంతాల ప్రజలను అధికారులు ముందస్తు చర్యగా పునరావాస కేంద్రాలకు తరలించాలని, పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని భారీ వర్షాలు, వరదలకు అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని చేపలవేటలకు వెళ్లకుండా, వాగులు వంకల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్, భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య, నాయకులు మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, బత్తుల వెంకటేశ్వర్లు, యలమంచి శ్రీనుబాబు, కొడాలి లోకేష్‌బాబు, మర్మం సమ్మక్క, వాగే ఖాదర్‌బాబు, బొల్లి సత్యనారాయణ, కొమరం చంటి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోస్టు కార్డు ఉద్యమం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

అర్హులైన జర్నలిస్టులందరికి ఇంటిస్థలాలు కేటాయించాలని పాత్రికేయుల కుటుంబాలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పోస్టుకార్డు ఉద్యమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు బీ.వీ.రమణారెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో పాత్రికేయుల పాత్ర ఎనలేనిదని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని గ్రామస్థాయి నుండి పట్టణం వరకు తీసుకెళ్ళడంలో ముందుండి నడిపింది పాత్రికేయులేనని అన్నారు. ఉద్యమ సమయంలో సాక్షాత్తు నేటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావునే జర్నలిస్టుల యొక్క పాత్ర గురించి ఎంతో గొప్పగా చెప్పారని నేడు అదేజర్నలిస్టులపై వివక్షత చూపుతూ ఏ విధమైన న్యాయం చేయడం లేదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మొబగాపు ఆనంద్, డివిజన్ అధ్యక్షులు తోకల నాగేశ్వరరావు, పోకల శ్రీనివాస్, పిల్లి రాజు, దాసరి క్రాంతి,బోనాల లక్ష్మీనరసింహానాయుడు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పాకాల వాగును పరిశీలించిన ఎసి డేవిడ్

గూడూరు, జూలై 26, ప్రభాతవార్త

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గూడూరు సమీపంలోని పాకాల వాగు వరద ఉధృతిని జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ బుధావారం పరిశీలించారు. జోరు వాన కారణంగా మంగళవారం రాత్రి వరకు పాకాల వాగు వంతెనపై నుండి పొంగి ప్రవహించిన ప్పటికీ బుధవారం ఉదయం వరకు కొంత శాంతించింది. ఆగని వర్షం వల్ల మళ్లీ వాగు పొంగి ప్రవహించే అవకాశం ఉంటుందని, తగు జాగ్రత్తలు పాటించాలని ఎసి సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ అశోక్‌కుమార్ ఉన్నారు. ఇదిలా ఉండగా బుధవారం సాయంత్రం నుండి పాకాల వాగు మళ్లీ వంతెనపై నుండి ప్రవహించడంతో ఈ మార్గాన్ని మూసి



వేసారు.

**గ్రామాలను సందర్శించిన తహసిల్దార్..**

భారీ వర్షాల నేపథ్యంలో పరిస్థితిని పరిశీలించేందుకు బుధవారం తహసిల్దార్ అశోక్‌కుమార్ మండలంలోని పలు గ్రామాలను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేసారు. బొల్లెపెల్లి గ్రామాన్ని సందర్శించిన తహసిల్దార్ పెంకుటిళ్ల పరిస్థితిని పరిశీలించారు. పదేళ్ల క్రితం వదిలి పెట్టిన ఇల్లు శిథిలావస్థలో ఉన్న దానిని గుర్తించి పంచాయతి కార్యదర్శి ద్వారా తలుపులకు నోటీసు అంటించారు. అనంతరం దామరవంచ శివారు పిల్లిగుండ్లతండాను తహసిల్దార్ సందర్శించి అక్కడి పరిస్థితిని తండావాసులను అడిగి తెలుసుకున్నారు. పాకాల వాగుకు సమీపంలో ఉన్న ఈ తండాలో తండావాసులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అంతకు ముందు బుధవారం ఉదయం పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతంలో ఉన్న ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను సందర్శించిన తహసిల్దార్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్య నిర్వహణ గురించి పరిశీలించారు.

# తిమ్మాపురం వాగును పరిశీలించిన సిఐ

గూడూరు, జూలై 26, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారి తిమ్మాపురం గిరిజన గ్రామానికి సమీపంలో ఉన్న వాగు ప్రవాహ ఉధృతిని గూడూరు సిఐ ఫణిధర్, ఎస్ఐ రాణాప్రతాప్‌లు బుధవారం పరిశీలించారు. కొన్ని రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల కారణంగా మండలంలో వాగులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్న విశయం తెలిసిందే. దొరవారి తిమ్మాపురం గ్రామం నుండి బయటి ప్రాంతాలకు వెళ్లేందుకు ఉన్న కచ్చా రహదారిపై ఉన్న వాగు ప్రవాహం వల్ల రాకాపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ క్రమంలో గ్రామస్తులను కలిసేందుకు వెళ్లిన సిఐ, ఎస్ఐలు మార్గమధ్యంలో ఉన్న వాగును పరిశీలించారు. అక్కడ కనిపించిన కొంతమంది గ్రామస్తులతో వారు మాట్లాడి వాగును దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి....

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో రెడ్ అలెర్ట్ ప్రకటించినందున గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడూరు సిఐ ఫణిధర్ కోరారు. రైతులు ఎవరు కూడా పొలాలకు వెళ్లవద్దని, కూలీలను తీసుకెళ్లవద్దని కోరారు. గొర్రెలు, మేకలు, పశువులను మేపేందుకు అడవుల్లోకి



వెళ్లవద్దని, వాగులు, ఒర్రెల వద్ద నీళ్లలోకి దిగడం, సెల్ఫీలు దిగే ప్రయత న్నం చేయవద్దని అన్నారు. వాగులు పొంగి ప్రవహిస్తున్న క్రమంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నందున్న ప్రజలు తమ ప్రయాణాలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని కోరారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితి ఏర్పడితే 100 లేదా 108కి డయల్ చేయాలని కోరారు.

## చెవిలో పూలతో పంచాయతి కార్మికుల నిరసన



గూడూరు, జూలై 26, ప్రభాతవార్త

తమకు కనీస వేతనాలు అమలు చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలన్న డిమాండ్‌తో గూడూరులో మండలానికి చెందిన పంచాయతి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 21వ రోజుకు చేరుకుంది. వర్షంలో కూడా తమ ఆందోళనను కొనసాగిస్తున్న పంచాయతి కార్మికులు రోజుకో రూపంలో ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం సమ్మె శిబిరం వద్ద కార్మికులు చెవుల్లో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే జెఎసి నాయకులతో చర్చలు జరిపి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు గోపాల్, వెంకటయ్య, మొయినొద్దీన్, సత్యనారాయణ, ఉప్పలయ్య, ముత్తయ్య, అయిలయ్య, రమేష్, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



గూడూరు, జూలై 26, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వ్యక్తుల కుటుంబాల వారిని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీ నాయక్ బుధవారం పరామర్శించారు. మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో అజ్మీర బొంద్యాలు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయమందించారు. మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ గ్రామంలో తోట కొమురమ్మ ఇటీవల మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన మురళీనాయక్ వారికి రూ.10వేల ఆర్థికసాయ మందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్లె వెంకటేశ్వర్లు, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, వీరస్వామి, శంకర్, మహేందర్, రమేష్, శివకృష్ణ పాల్గొన్నారు.

## ఏజెన్సీలోని పాఠశాలలపై దృష్టి సారించాలి



గూడూరు, జూలై 26, ప్రభాతవార్త

ఏజెన్సీలోని ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని ఎస్టీవీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసారు. పాఠశాలల అభివృద్ధి కొరకు ప్రభుత్వం అమలు చేస్తున్న మన ఊరు–మన బడి కార్యక్రమాన్ని ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపజేయాలని తన వినతిపత్రంలో కోరినట్లు రామన్ననాయక్ తెలిపారు. శిథిల దశకు చేరిన పాఠశాల భవనాలను గుర్తించి వాటిని పునరుద్దరించాలని, ఏజెన్సీలోని గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

## ఉధృతంగా అర్పనపల్లి వాగు



కేసముద్రం, జూలై 26, ప్రభాతవార్త

మండలంలోని అర్పనపల్లి శివారులో ఉన్న వట్టెవాగు బ్రిడ్జిపై నుండి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల వల్ల వాగు ఉపొ ్పంగి ప్రవహిస్తుండడంతో ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ముందు జాగ్రత్త చర్యగా ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో బ్రిడ్జి వద్ద బారికేడ్లు పెట్టి రహదారిని మూసివేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు, కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసువారి సూచనలు పాటించకుండా చేపలవేటకు వెళ్లేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా వట్టెవాగుపై లోలెవల్‌గా ఉన్న బ్రిడ్జి కారణంగా మాములు వర్షాలకు కూడా వట్టెవాగు బ్రిడ్జి పైనుండి ప్రవహిస్తుందని మాజీ పిసిసి సభ్యుడు దస్రునాయక్ అన్నారు. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలు తరచుగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని, ఇప్పటికైన వట్టెవాగుపై హైలెవల్ వంతెన నిర్మించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపించాలని కోరారు. వట్టెవాగు బ్రిడ్జిని బుధవారం ఆయన సందర్శించారు.




## ఆశ్రమపాఠశాలను సందర్శించిన బలరాంనాయక్



గూడూరు, జూలై 26, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలను మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి ఆశ్రమ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని అధికారుల ధృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తామన్నారు. మండలంలోని గూడూరు, భూపతిపేట, సీతానాగారం గ్రామాలను స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. గూడూరులోని చంద్రగూడెం ప్రాంతానికి చెందిన విఆర్ఎ కొత్తూరు లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయమందించారు. సీతానాగారం శివారు కొమ్ములవంచకు చెందిన తోట కొమురమ్మ మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను కూడా పసరామర్శించి ఆర్థికసాయమందించారు. భూపతిపేట గ్రామంలో బుధవారం ఎడవల్లి భధ్రయ్య మృతి చెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థికసాయమందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, కత్తి స్వామి, శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, యాకుబ్‌పాషా, రాసమల్ల యాకయ్య, ముత్యం ప్రవీణ్, ఎలమందల శ్రీనివాస్, దోమ ఉపేందర్, భధ్రాసింగ్, రసూల్, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సహాయక చర్యలో గంగారం ఎస్ఐ

గంగారం, జూలై 26, ప్రభాతవార్త



భారీ వర్షాల నేపథ్యంలో గంగారం మండలంలో పలుచోట్ల వాగులు, కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలోని కోమట్లగూడెం వెళ్లే కల్వర్టు వద్ద బుధవారం వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అక్కడికి ట్రాక్టర్‌లో చేరుకున్న ఎస్ఐ దిలీప్ సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదాలు జరగకుండా సిబ్బందితో కలిసి ఈ మార్గంలో వెళ్లే వారికి జాగ్రత్తలు చెప్పి వారిని ట్రాక్టర్ సాయంతో కల్వర్టు దాటించారు. ఈ సహాయక చర్యల్లో సర్పంచ్ గొగ్గెల్ల సుగుణ, లక్ష్మయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

కేసముద్రం, జూలై 26, ప్రభాతవార్త

అర్హులైన జర్నలిస్టులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలను కేటాయించాలని టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండి సంపత్‌కుమార్ డిమాండ్ చేసారు. అదేవిధంగా జర్నలిస్టుల హెల్త్‌కార్డుల జారీ కూడా పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలన్నారు. యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో సిఎం కెసిఆర్‌కు రాసిని పోస్టుకార్డులను స్థానిక జర్నలిస్టులతో కలిసి పోస్ట్ చేసారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు స్వరాష్ట్రంలో ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. అనేక పర్యాయాలు జర్నలిస్టులకు ఇళ్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీలు తొమ్మిదేళ్లు గడిచినా అమలుకు నోచుకోలేదన్నారు. కార్యక్రమంలో వేల్పుల రాజేశ్వర్‌రావు, బండారు మధు, దూదికట్ల రామచారి, చాగంటి శ్రీను, రాము పాల్గొన్నారు.

# అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నారు

పరిస్థితి అదుపులోనే ఉంది.. ప్రజలు ఆందోళన చెందవద్దు..రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్



మహబూబాబాద్, జూలై 26, ప్రభాతవార్త
గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నారని ప్రజలు ఆందోళన చెందవద్దని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. బుధవారం పట్టణ శివారులోని మున్నేరువాగును జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పి శరత్‌చంద్రపవార్‌లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారీగా కురుస్తున్న వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేశామని అన్నారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్తాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారన్నారు. ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు ఉండకూడదని వారి కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్నిపిహెచ్‌సిల్లో 24గంటల పాటు వైద్యసేవలు అందుబాటులో ఉండేలా, అన్నిరకాల మందులు నిల్వ ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. గర్భిణీలను సైతం పిహెచ్‌సిలకు తరలించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు, కుంటల వద్దకు వెళ్లవద్దని హితవుపలికారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా సిఎం కేసీఆర్ ప్రతి నీటిచుక్కను ఒడిసి పట్టుకునే విధంగా చెరువులను పునరుద్దరించారని స్పష్టం చేశారు. దీంతో చెరువులు పూర్తిస్థాయిలో సామర్థ్యానికి చెరుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందు, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఫరీద్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దంచికొడుతున్న వానలు... జలద్రిగ్భందంలో ఓరుగల్లు

త్రీ సిటీలో 25కు పైగా నీటమునిగిన కాలనీలు
నగరానికి స్థంబించిన రాకపోకలు
నిండుకుండలా జలాశయాలు
మత్తళ్లు పోస్తున్న చెరువులు
ఉప్పొంగుతున్న వాగులు, వంకలు
ఓరుగల్లు ఉమ్మడి జిల్లాను రెడ్ అలార్టుగా ప్రకటించిన అధికారులు

ప్రభాతవార్త- హన్మకొండ:
గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా దంచికొడుతున్న కుంబవృష్టి వర్షాలతో ఓరుగల్లు ఉమ్మడి జిల్లా జలద్రిగ్భందమైంది. వరంగల్ నగరంలోని హన్మకొండ, కాజీపేట, వరంగల్ త్రీ సిటిలోని లోతట్టు ప్రాంతాలైన 25 కాలనీలు జలద్రిగ్భందంలో చిక్కుకున్నాయి. కాగా గత రెండురోజులుగా మహిళలు, వృద్దులు, చిన్నారులను జలద్రిగ్భందమైన కాలనీలోని ఇళ్లలో నుండి సురక్షిత ఆవాస ప్రాంతాలకు స్థానిక పోలీసుల సమకారంతో ఎన్‌డిఆర్‌ఎస్ టీమ్‌లు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. నగరంలోని అనేక లోతట్టు ప్రాంతాలు నీటిలో చిక్కుకున్నాయి. నరగ పరిసర ప్రాంతాలనుండి నగరానికి రాకపోకలకు అంతరాయం ఏర్పడి జనజీవనం స్థంబించింది. హన్మకొండ, న్యూశాయంపేట, వడ్డెపల్లి, హంటర్‌రోడ్డు ములుగు రోడ్డు, కాజీపేటలోని లోతట్లు ప్రాంతాల కాలనీలు వరంగల్ హంటర్ రోడ్డును అనుకొని ఉన్న సంతోషిమాత నగర్, శివనగర్, కాశిబుగ్గ, ఎన్‌టిఆర్‌నగర్, ఎసిరెడ్డినగర్, హన్మకొండలోని వాజ్‌పయ్‌నగర్, అశోక్‌నగర్, వికాస్‌నగర్, పలు ప్రాంత కాలనీలు జలద్రిగ్భందమయ్యాయి. లోతట్లు ప్రాంతాల ఇండ్లకు నీళ్లు రావడంతో ప్రజలు గత మూడు రోజులుగా నానా నరకయాతన పడుతున్నారు. వర్షపు నీరే కాకుండా రోడ్లపై రావడంతో ఎటు చూసిన నగరం నలు విధులు నదులను తలపిస్తున్నాయి. ఓరుగల్లు నగరమే కాకుండా ఓరుగల్లు జిల్లాలోని గ్రామాలలోని చెరువులు నిండుకుండలా మత్తళ్లు పోస్తూ నదిలా ప్రవహిస్తూ నగరానికి వచ్చే రోడ్లపైకి నీరు చేయడంతో నగర పరిసర ప్రాంతాలు రహదారులన్ని చెరువులను తలపిస్తున్నాయి. కాగా గత నాలుగు రోజుల నుండి అధికార యంత్రాంగంతో పాటు పోలీసులు ప్రయాణాలు మానుకోవాలని పరిసర గ్రామాలతో పాటు ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నగరంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారులతో పాటు కార్పొరేషన్ కూడా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రి ఎర్రబెల్లితో సహా హన్మకొడ వరంగల్ జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. నగర సీపీ రంగనాథ్ సైతం పోలీసులను అప్రమత్తం చేసి లోతట్లు ప్రాంతాలను సందర్శిస్తున్నారు. కాగా ప్రతి యేటా వందల కోట్ల రూపాయలతో నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని వరదల నివారణకు శాశ్వత మరమ్మత్తులు చేపడుతామని అటు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికి ప్రతి సంవత్సరం దంచికొడుతున్న వానలకు ఓరుగల్లు నగరం నీటమునగడం శరామామూలైందని జలయమైన లోతట్టు ప్రాంతాల ప్రజలు మండిపడుతున్నారు. భారీ వర్షాలకు నగరంలోని వడ్డెపల్లిచెరువు, ఉర్సు గుట్ట సమీపన చెరువు, బట్టుపల్లి చెరువే కాకుండా నగర పరిసర ప్రాంతాల,గ్రామాల చెరువులన్నీ నిండుకుండలా నిండి మత్తడి పడుతుండటంతో ఎటు చూసినా నీటి ప్రవాహంతో ఓరుగల్లు నగరం నిండుకుండలా తలపిస్తుంది. ఇకనైనా వరుణ దేవుడు శాంతించాలని నగరం వర్షపు నీటికి ముంపుకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఓరుగల్లు ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





# వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ శశాంక

నర్సింహులపేట, జూలై 26, ప్రభాతవార్త
ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన వచ్చే నీటి ఉధృతితో ఏలాంటి సంఘటనలు జరుగకుండా అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి,ప్రజలకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం మండలంలోని కౌసల్యదేవిపల్లి ఆకేరువాగు బ్రిడ్జివద్ద ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల వలన ఫొటెత్తున్న నీటి ఉదృతిని ఎస్పీ శరత్‌చంద్ర ఫవార్‌తో కలిసి పరిశీలించారు. ప్రజలు ఎట్టిపరిస్దితుల్లోను నీరు పారుతున్న రోడ్లను దాటకుండా ఉండాలని, శిథిలావస్దలో ఉన్న ఇండ్లలో ఉండకూడని, ప్రజలు విద్యుత్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసర పరిస్దితుల్లో కంట్రోల్ రూం నెం 7995074803కు ఫోన్ చేయాలని తెలిపారు. 24గంటలు అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు స్దానిక ప్రజాప్రతినిధులు ఎంపిపి టెకుల సుశీలయాదగిరిరెడ్డి,తహశీల్దార్ వివేక్, ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే డబుల్ ఇండ్ల నిర్మాణం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా
544ఇండ్ల లబ్దిదారులకు ఇంటి హక్కు పత్రాల పంపిణీ
పారదర్శకంగా లాటరీ పద్ధతిన ఇండ్ల కేటాయింపు
50లక్షలతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి
వారం రోజుల్లో విద్యుత్ కనెక్షన్‌లు అందించాలి
53లక్షలతో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు
కేసిఆర్ కాలనీగా నామకరణం



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి
పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి అర్హులైన లబ్దిదారులకు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. భూపాలపల్లి పట్టణంలో వేషాలపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఇంటి హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ..భూపాలపల్లి జిల్లాలో రెండు బ్లాక్లలో 960ఇండ్ల నిర్మాణ పనులు ప్రభుత్వం చేపట్టిందని, వీటిలో 544ఇండ్లకు పారదర్శకంగా లాటరీ పద్ధతిన లబ్దిదారులను ఎంపిక చేశామని, అందరి సమక్షంలో ఇండ్ల కేటాయింపు చేసి నేడు హక్కు పత్రాల పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. 544ఇండ్లకు త్రాగునీటి సరఫరా కోసం 50లక్షలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరలో పంప్ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసి ప్రతి ఇంటికి నీటి సరఫరా చేస్తామని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులు ఇంటిహక్కు పత్రం పొందిన తర్వాత వారి ఇంటికి తాళం వేసుకొని, విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు దరఖాస్తు చేసుకోవాలని, వారం రోజుల్లో విద్యుత్ కనెక్షన్ అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ..ఇంటి హక్కు పత్రాలు పొందుతున్న లబ్దిదారులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికీ సొంత



ఇల్లు అనేది ఒక కల, అలాంటి కలను మన ముందు ఉంచిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి 100% సబ్సిడీతో పూర్తి ఉచితంగా పేదలకు అందిస్తున్నామని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులకు మాత్రమే పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 53లక్షల నిధులతో ఇక్కడ లబ్దిదారులు వివిధ కార్యక్రమాల నిర్వాహణ కోసం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నీటి సరఫరా కోసం ప్రభుత్వం 50లక్షల నిధులు మంజూరు చేసిందని, పనులు పూర్తి చేసి ప్రతి ంటికి పైన ట్యాంక్ ఏర్పాటు చేసి నీటి సరఫరా చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈడబుల్‌బెడ్ రూం కాలనీకి కేసిఆర్ కాలనీ అని నామకరణం చేస్తూ ఆవరణలో స్థానికంగా ఉండే ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యమంత్రి ఆకాంక్షించిన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌ఫర్సన్ సెగ్గం వెంకటరాణి, వైస్ ఛైర్మన్ కొత్త హరిబాబు, ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్, స్థానిక కౌన్సిలర్ బానోతు రజిత, కౌన్సిలర్‌లు, మున్సిపల్ కమిషనర్ అనిల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.